నేడు జిల్లాకు సీఎం రాక

- రైతు బరోసా, రుణమాఫీ ప్రకటన చేసే అవకాశం
- మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ఆశలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కాంగ్రెస్ సారధ్యంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతు పండగలు మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల పరిధిలోని అమిస్తాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రైతు పండగలకు జిల్లాకు రానున్నారు. రైతు సంబరాలలో బాగంగా ఏర్పాటు చేసిన 76 స్టాల్స్‌ను పరిశీలిస్తారు. అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో అయన పాల్గొని ప్రసంగిస్తారు.ఈసభలో పూర్తి స్థాయిలో రుణమాఫీ, రైతు బరోసా, ఫించన్ల పెంపుతో పాటు ఇంకా ఇతర హామీల అమలుపై సీఎం ప్రకటన చేస్తారన్న ఆశతో జిల్లా ప్రజలు ఉన్నారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శనివారం | నవంబర్ 30. 2024 | www.navatelangana.com

సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల /రాజాపూర్



అమిస్తాపూర్ లో జరగనున్న రైతుల సదస్సు సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవ సంబరాల్లో భాగంగా నేడు మహబూబ్‌నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ దగ్గర నిర్వహిస్తున్న రైతు సదస్సు సీఎం బహిరంగ సభకు జడ్చర్ల నియోజకవర్గంలోని నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. సందర్భంగా ఈ సభలో రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు.

పట్టుకోసం పాకులాట

- పాలమూరులో వేడెక్కిన రాజకీయాలు
- దీక్షా దివస్‌లో బీఆర్ఎస్, రైతు సంభరాల్లో కాంగ్రెస్
- పట్టుకోసం ఒకరు ఉనికి కోసం మరోకరు
- రాష్ట్ర నాయకులు పాలమూరు జిల్లాలోకి
- స్థానిక ఎన్నికలలో విజయ బేరీ మోగించాలని పిలుపు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను తలపించేలా రాజకీయ పార్టీలు తమ కార్యక్రమాలను ఉధృతం చేశారు. రాష్ట్రం కోసం దీక్ష చేపట్టిన నవంబరు 29న దీక్షా దివస్‌గా బీఆర్ఎస్ నాయకులు జరుపుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబరు 7తో ఏడాది పూర్తవుతున్న సందర్బంగా కాంగ్రెస్ రైతు సంబరాలు చేసుకుంటున్నారు.జిల్లాలో ఎక్కడ చూసినా.. విమర్శలు ప్రతి విమర్శలు చేస్తూ...దుమ్మెత్తి పోసుకుంటున్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఏలాగైనా పట్టుసాధించాలని ఒకరు ఉనికిని కాపాడుకోవాలని, మరొకరు తహ తహలాడుతున్నారు. అందుకోసమే రాష్ట్ర కేంద్రం నుంచి నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు వచ్చి పాలమూరులో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

స్థానిక ఎన్నికలు మరో రెండు నెలల్లో జరుగుతాయని ఊహాగానాలు వస్తుండగా నాయకులు పట్టుకోసం పాకులాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు జరుగుతున్న సమయంలో కేంద్రంతో హామీ తీసుకునేందుకు బీఆర్ఎస్ అగ్రనేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నవంబరు 9న ఆమరన నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో కేంద్రం దిగొచ్చి రాష్ట్రం ఇస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ రోజును ప్రతి ఏటా దీక్షాదివస్‌గా జరుపకుంటున్నారు. ఐదు జిల్లాల పరిధిలో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు వచ్చి దీక్షలో పాల్గొన్నారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన దీక్ష శిభిరంలో మాజీ మంత్రి చెర్లకోల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో పాటు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్‌లోనూ... ఈ దీక్ష కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మర్రిజనార్థన్‌రెడ్డి, భీరం హర్షవర్థన్‌రెడ్డి తధితరులు పాల్గొన్నారు. వనపర్తి, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో సైతం ఈ దీక్షా దివస్‌లు నిర్వహించారు. 10 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతు సంభరాలు జరుపుకుంటుంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని భూత్పూరు మండలం అమిస్తాపూర్ వద్ద రైతు పండగలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమకుమార్‌రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు హజరైయ్యారు. ప్రభుత్వ పరిధిలోని అనేక రంగాలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రభుత్వ కార్యక్రమాలను చెప్పె ప్రయత్నం చేశారు.వేలాది మంది రైతులు, జిల్లా ప్రజలు, అధికారులు స్టాల్స్‌ను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ..

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా నాయకులు ప్రజలను ఆకర్శించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా వచ్చే డిసెంబరు లేక జనవరిలో సర్పంచు ఎన్నికలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి బీసీ గనన పూర్తి చేసి ఎన్నికలకు పోయే అవకాశాలున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుండగా ప్రతి ప్రక్షాలు సైతం అధికార పక్షానికి దీటుగా కార్యాచరణ మొదలు పెట్టాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలాని బీఆర్ఎస్ చెబుతుంటే... ఒకే సారి రెండు లక్షల రుణమాఫీ చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని అధికార పక్షాలు చెబుతున్నాయి.

ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్



నవతెలంగాణ -మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చయాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉన్నదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సర్వసభ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ని నియమించాలని చెప్పారు.ఉపాధ్యాయుల పెండింగ్‌లో ఉన్న డిఎను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరంల నుంచి సీఆర్పీలు విధులు నిర్వహిస్తున్నారని సీఆర్పీల అందరిని ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి సుధాకర్, టీఎస్‌యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు జానకమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం 2023లో కుట్రపూరితంగా అనేక షరతులతో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపాదించిందని దీనివల్ల మహిళా లోకానికి ఎలాంటి ఉపయోగం లేదని ఎలాంటి షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొండికంటి పద్మావతి డిమాండ్ చేశారు. డిసెంబర్ 6 7 8 తేదీలలో ఢిల్లీ నగరంలో జరుగుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్‌ను ,కరపత్రాలు ప్రచార సామాగ్రిలను శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండికంటి పద్మావతి మాట్లాడుతూ భారత దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలైన మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యాన్ని సాధించేందుకు సాగిస్తున్న పోరాటంలో అనేక మైలురాళ్లు దాటారని తెలిపారు. జాతీయ మహాసభలకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జి భార్గవి, కార్యవర్గ సభ్యులు కోటా శ్రీలత ఎం మాధవి కౌన్సిల్ సభ్యులు ఎం.జ్యోతి, ఎం.పద్మ సత్యమ్మ,ధనలక్ష్మి మౌనిక ప్రియాంక చెన్నమ్మ, సరిత తిరుపతమ్మ గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య

నవతెలంగాణ నవాబ్ పేట..



నేడు పాలమూరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అబి, మానులు మహిళలు రైతులు విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు రాం చంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సాయంత్రం మహబూబ్ నగర్ లో రైతు పండుగ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై రైతుల సంక్షేమం గురించి నిర్వహిస్తున్న రైతు పండుగ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కేజీబీవీ విద్యార్థులకు టీషట్లు పంపిణీ



నవతెలంగాణ -రాజాపూర్

మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలోని చొక్కంపేట పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పీఆర్‌టీ యూ రాజాపూర్ మండల అధ్యక్షుడు గోపీకాంత్ రెడ్డి శుక్రవారం రాజాపూర్ కేజీబీవీ పాఠశాలలో ఆటలలో ఉత్తమ ప్రతిభకనపరించిన విద్యార్థులకు తన తండ్రి ప్రహ్లాద్ రెడ్డి గారి జ్ఞాపకార్థం ఎంఇఓ సుధాకర్ ఆధ్వర్యంలో టీషర్ట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోపీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తండ్రి ప్రహ్లాద్ రెడ్డి కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులు అని వారు ఎంతో మంది ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దారని వారి జ్ఞాపకార్థం విద్యార్థులకు టీ షర్ట్ లు అందించారు. అదే సందర్భంలో ఎంఈఓ సుధాకర్ మాట్లాడుతూ తమ తండ్రి తన పద్నాలుగ ఏటా చనిపోయారని తండ్రి గుర్తు చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని తెలిపారు.అదే విధంగా 10వ తరగతిలో మంచి మార్కులు సాధించే విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, కేజీబీవీ ప్రిన్సిపాల్‌పావని,ఉపాధ్యాయులుఎల్లయ్య,ఉదయ్‌కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

రైతు కుటుంబానికి చెక్కు అందజేత

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల పరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన రైతు పోలీస్ రాములు తన వ్యవసాయం పొలం లోని ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించాడు.విద్యుత్ శాఖ ద్వారా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చొరవ తీసుకుని 4,50,000 రూపాయల చెక్కును మంజూరు చేయించి రైతు భార్య పోలీస్ యాదమ్మకు చెక్కును ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, స్టార్ రాములు ఉన్నారు.

వరి పండించడంలో దేశంలో మొదటి స్థానం తెలంగాణ

- రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం
- రైతుల అభిప్రాయం మేరకే కొత్త పథకాలు : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో పండని విధంగా ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 66.7లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి మొదటి స్థానంలో నిలబడిందని రాష్ట్ర నీటి పారు దల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి బూతప్పూర్ మండలం మిస్సాపూర్ గ్రామంలో జరుగుతున్న రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. స్టాళ్లను పరిశిలించారు. అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా వరి సాగు చేసి దేశంలో మొదటి స్థానం సాధించిందన్నారు. అందుకే రైతులు పండగ చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు మంచి పంటలు పండాయని ప్రభుత్వం సైతం దొడ్డు రకానికి మద్దతు ధరకు కొనుగోలు చేసి, సన్న రకం వరి కి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగు తుందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని తెలియజేశారు. రైతు పండగ ఏర్పాట్లు, స్టాళ్ల చాల అద్భుతంగా ఉన్నాయనీ ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం వారి దక్షత అని కొని యాడారు. గత పాలకులు రుణమాఫీ చేస్తా మని చెప్పి మొదటి అయిదు సంవత్సరాల్లో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసిందన్నారు. మిగిలిన కొంత మంది రైతుల రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తారని తెలిపారు.అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అండగా ఉండేందుకు ఏది మంచిదో రైతులే చెప్పాలన్నారు. మీ సలహాలు సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లాలో రెండు పామాయిల్ మిల్లులు ఏర్పాటు చేస్తా మన్నారు.పామాయిల్ పంటను రైతు ఇంటివద్దనే కొంటామని రైతులకు పామా యిల్ సాగు పై భరోసా కల్పించారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి.చిన్నారెడ్డి,ఎమ్మెల్యే దేవరకద్ర జి. మధు సుధన్‌రెడ్డి, మహబూబ్ నగర్ యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల అనిరుధ్ రెడ్డి, షాద్ నగర్ వీర్లపల్లి శంకర్, వనపర్తి తూడి మేఘా రెడ్డి, మక్తల్ వాకిటి శ్రీహరి, అచ్చంపేట డా. వంశి క్రిష్ణ, నారాయణపేట పర్ణిక రెడ్డి, కల్వకుర్తికసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్,జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, పాల్గొన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యం గోదాములకు తరలించండి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని నూటికి నూరు శాతం కొనుగోలు చేసి కేంద్రాల నుండి గోదాములకు తరలించాలని, రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి తో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులతో వానకాలం ధాన్యం సేకరణ పై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావు,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డి సమావేశంలో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న ధాన్యాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెంటనే తరలించడంతోపాటు, చెల్లింపులు సైతం త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యేలు మహబూగర్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి కసి రెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి మేఘా రెడ్డి, నారాయణపేట ఫర్నికా రెడ్డి, జడ్చర్ల అనిరుద్ రెడ్డి ,షాద్నగర్ వీర్లపల్లి శంకర్, అచ్చంపేట డాక్టర్ వంశీకృష్ణ,డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లతోపాటు, రాష్ట్ర పౌరసరఫరాల అధికారులు, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అవయవ, దేహ దానానికి ముందుకు రావడం హర్షణీయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.రాములు.



నవతెలంగాణ నవాబ్ పేట

పార్థివ దేహాలను మెడికల్ కళాశాలలకు అప్పగించడం వైద్య విద్య అభ్యసించే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తన తల్లి గోరెంక చెన్నమ్మ మృతదేహాన్ని నారాయణపేట మెడికల్ కళాశాలకు అప్పగించిన కృష్ణయ్య అలియాస్ మిలిటెంట్ గంగన్న త్యాగం హర్షనీయమని వక్తలు పేర్కొన్నారు.మహబూబ్నగర్ జిల్లా నవాబ్ పేట మండలం లోకిరేవు గ్రామానికి చెందిన గోరెంక చెన్నమ్మ సంతాప సభ శుక్రవారం గ్రామ ప్రధాన కూడలిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రాష్ట్రస్థాయి వక్తలు హాజరై మాట్లాడుతూ పనిలేకుండా బ్రతికే కొన్ని వర్గాల వారు ఏర్పాటు చేసిన మూడవిశ్వాసాల నుంచి ప్రజలు నెమ్మదిగా బయటికి రావాలని పిలుపునిచ్చారు. చనిపోయిన తర్వాత దేహాలను మెడికల్ కళాశాలకు ఇచ్చే సంస్కృతి చాలా గొప్పదని, సీతారామ్ ఏచూరి, సాయిబాబా, లక్ష్మీ దేవమ్మ లాంటి మేధావి వర్గానికి చెందిన వ్యక్తులు ఈ మధ్యకాలంలో తమ దేహాలను మెడికల్ కళాశాలకు ఇచ్చారని తెలిపారు. లోకిరేవులాంటి మారు మూల గ్రామానికి చెందిన గోరింక చెన్నమ్మ మృతదేహాన్ని సైతం వారి కుటుంబ సభ్యులు మెడికల్ కళాశాలకు ఇవ్వటం ఆదర్శప్రాయమన్నారు. ఇలాంటి త్యాగాల వల్ల అనవసర ఆడంబరాలు, ఖర్చులు తగ్గిపోవడమే కాకుండా వైద్య శాస్త్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరు కృష్ణయ్య స్ఫూర్తిని తమ గ్రామాలకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమానికి అంబేద్కర్ జాతర ఫౌండర్ జి.సుధాకర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు,టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్వకేట్ రాములు, సీఐటీయూ జిల్లా నాయకులు తెలుగు సత్తయ్య, తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్, జిల్లా నాయకులు రాజేష్ మాదిగ, బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ ఆనంద్, టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి గోప్లాపూర్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వస్పుల ప్రవీణ్ కుమార్, కంచనపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు,లోకిరేవు మాజీ సర్పంచ్ సత్యం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు లోకిరేవు యాదయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్, స్థానిక అంబేద్కర్ యువజన సంఘం యువకులు , పలువురు మహిళలు పాల్గొన్నారు.

బొటానికల్ గార్డెన్ ను సందర్శించిన ట్రైనీ ఐఎస్ఐ ఆఫీసర్లు



జడ్చర్ల : స్థానిక డా.బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల,జడ్చర్ల లో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను అల్ ఇండియా సర్వీసెస్ లో శిక్షణ పొందుతున్న 5 గురు ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్లు సందర్శించారు. వీరికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య గార్డెన్‌లోని వివిధ భాగాలను తిప్పి చూపించారు. గార్డెన్ విద్యార్థులే ఏర్పాటు చేశారని, దాని బాగోగులు కూడా విద్యార్థులే చేసుకుంటున్నారని తెలిపారు.అతి తక్కువ నీటితో 5 ఎకరాల గార్డెన్ ను పెంచుతున్న తీరును అభినందించారు. గార్డెన్ లోని ఔషధమొక్కలు,అంతరించిపోతున్న అరుదైన మొక్కలను చూసి సంతోషించారు. అదేవిధంగా గార్డెన్‌కు అనుబంధంగా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా విద్యా కేంద్రాన్ని సందర్శించి అక్కడ భద్రపరచిన అతిపెద్ద జెర్రిపోతు కుబుసాన్ని, ఇటీవల జడ్చర్ల పరిసర ప్రాంతాల్లో పట్టుకున్న పాములను చూసి ఆనంద౯పడ్డారు. విద్యార్థులే పాములను సంరక్షిస్తూ ప్రజలకు మేలుచేయడం చాలా అరుదైన అంశం అని కొనియాడారు.వీటన్నిటికీ కరణభూతమైన డా. సదాశివయ్య ను అభినందించారు. అనంతరం గార్డెన్ లో మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా నర్మద, శ్రీనివాసులు, డా. సదాశివయ్య, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఏడాది పాలనా శూన్యం: మాజీమంత్రి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



టీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో చేసిన ప్రతి అభివృద్ధి కనిపిస్తుందని మీ ఏడాదిపాలనలో మాటలు తప్ప చేసింది సోనియామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ నియోజకవర్గంలో వేసిన రోడ్లు నిర్మించిన భవనాలు కనిపిస్తున్న పార్కులు మా పాలనలో చేసినవే అని తెలిపారు. రైతులు మహిళలు విద్యార్థులు అన్ని కుల వృత్తులు అన్ని కులాల వారికి మా పాలనలోనే ప్రతి ఇంటికి ఒక పథకం అందించామని తెలిపారు. మీరు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది పానల్లో ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారని ఆరోపించారు. నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. ఈ ఏడాదిలోని తిరిగి కేసీఆర్ వైపు ప్రజలంతా చూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా గులాబీ జెండా ఎగడం ఖాయమని అన్నారు. ఈ దీక్ష దివాసులు మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి అలా వెంకటేశ్వర రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్గౌడ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- మిడ్జిల్





టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీని జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రం లోని ఎమ్మార్సీ భవనంలో ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా వెంకటయ్య కార్యదర్శిగా రమేష్, ఉపాధ్యక్షులుగా జానకమ్మ, నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా రమేష్ ను కోశాధికారిగా రవికుమార్ను 9 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీయంగా ఎన్నుకున్నారు. రెండోసారి అధ్యక్షులు కార్యదర్శులుగా ఎన్నికైన వెంకటయ్య రమేష్ ను మండల విద్యాధికారి సుధాకర్, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు భారీ భద్రత



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలో రైతు దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో మల్టీజోనల్ ఐజి సత్యనారాయణ జిల్లా ఎస్పీ డి జానకి తో కలిసి భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు వెల్పేడ్ దిగు స్థలం సభ స్థలాలను పరిశీలించారు. సభ భద్రత కోసం 8 మంది ఎస్పీలు,9మంది ట్రైనింగ్ ఐపీఎస్‌లు,8 మంది అడిషనల్ ఎస్పీలు, 20 మంది డిఎస్పీలు, 40 మంది సీఐలు, 95 మంది ఎస్ ఐలు ,, 380 మంది ఏ ఎస్సైలు,680 మంది కాని స్టేబుల్స్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ ఏర్పాట్లు భద్రత నిర్వహిస్తారని తెలిపారు.

గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ- మిడ్జిల్

తెలంగాణ రాష్ట్రంలో అబద్దాలతో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ కూడా 6 గ్యారంటీల పేరుతో ప్రజలను, రైతులను, మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని యువమోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని మోసపూరిత హామీలు చెప్పిన ప్రభుత్వానికి రాబోవు రోజులే బుద్ధి చెప్తారా తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి విద్యార్థికి స్కూటీలు ఇస్తామని చెప్పిన మాట ఎటు పోయింది అని నిలదీశారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు జూన్ 2న వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇస్తానన్న మాట ఎటు పోయిందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలలో ప్రభుత్వ గురుకులాలలో పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇబ్బందులకు గురవుతున్నారు ఇటు విషయంపై హైకోర్టు సీరియస్ అయిన తర్వాత ప్రభుత్వం మేలుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ నాయకులు రమేష్ గౌడ్ ,సతీష్ గౌడ్ , యాదయ్య అరవింద్, హరికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిని తనిఖీ

నవతెలంగాణ -ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధి లోని తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు సిబ్బందితో సమావేశమై పలు రికార్డులను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ఘూన్సీ ఆధ్వర్యంలో ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం నిర్వహణ గురించి చర్చించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ ప్రారంభం

- బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి
- ఆలయ కమిటీ సభ్యులకు రూ.2 లక్షల విరాళం

నవ తెలంగాణ- వనపర్తి



వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయం ప్రారంభం ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బోనాల పండుగలో శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో రణంగా స్వాగతం పలికారు. బోనమెత్తిన మహిళలతో ఊరేగింపుగా ఎమ్మెల్యే ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామ మహిళలు ఆడే బొడ్డెమ్మ ఆటలలో స్థానిక నాయకులు కిచ్చారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేసి సమస్యలను పరిష్కరించాలి

- జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్

నవతెలంగాణ -వనపర్తి



సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగు లను వెంటనే రెగ్యులర్ చేయాలని, తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వనపర్తి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా గోపాల్పేట స్థానిక మండల వనరుల కేంద్రం దగ్గర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అప్పటి ప్రతిపక్ష హెూదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, అది తక్షణం వీలుకాని పక్షంలో వెంటనే పే స్కేల్ అమలు చేస్తామని అప్పటి హనుమకొండ దీక్ష శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ ఏ హామీ కూడా నెరవేరలేదన్నారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 15 రోజుల్లోగా న్యాయం జరగకపోతే సమ్మెకు వెళ్తామన్నారు. ఈ విషయమై విద్యాశాఖ కమిషనర్ కు ఈనెల 18న సమ్మె నోటీసు అందజేశామన్నారు. కావున వెంటనే 15 రోజుల తర్వాత ఏ క్షణం నుంచి అయిన సమ్మెలోకి వెళ్తామని, అందులో భాగంగానే అన్ని జిల్లాలలో నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గోపాల్పేట మండల వనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎం.ఆర్.సి దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వహీద్, శ్రీనాథ్ రమేష్ మోహన్ మండల నాయకులు ఉద్యోగులు రవి ఈశ్వర్ మహేష్ కృష్ణ రమేష్ అరుణ హంసలత స్వర్ణలత నిర్మల మంజుల మెసెంజర్ మహేష్ పాల్గొన్నారు.

పెబ్బేర్‌లో ఫిర్యాదుల పేటిక ఆవిష్కరణ



నవతెలంగాణ పెబ్బేరు

జీసీడీఓ శుభలక్ష్మి విద్యార్థినులకు ఆత్మ రక్షణ పైన, అమ్మాయిల వ్యక్తి గత ఇబ్బం దుల పట్ల పలు జాగ్రత్తలు తీసు కోవాల్సిం దిగా జీసీడీఓ శుభలక్ష్మి సలహాలు సూచనలు ఇచ్చారు. శుక్రవారం మోడల్ స్కూల్లో ఫిర్యాదుల పేటికను ఆమె ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ప్రిన్సిపాల్ కు కానీ అందుబాటులో ఉన్న మహిళా ఉపాధ్యాయులకు తెలియజేయాల్సిందిగా సూచించారు. ఆ తర్వాత గ్రీవియెన్స్ బాక్స్ ను ఆవిష్కరించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ 21 వ శతాబ్దంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో దూస ుకెళ్తున్నారని...ఆదర్శ పాఠశాలలో ఆత్మనిర్భర భారత్ లో భాగంగా జరుగుతున్న కరాటే తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగమ్మ , విజయ లక్ష్మి , సుమిత్ర ,నాగమణి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు., ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం తాండూర్ సుదర్శన్ శెట్టి స్వగృహంలో నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు బిక్ష అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, గోపాలకృష్ణ గురుస్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు నాణ్యమైన భోజనం పెట్టాలి

నవతెలంగాణ పెబ్బేరు

పాఠశాలలో బాలికలకు నాణ్యమైన భోజనం పెట్టాలని తహసీల్దార్ లక్ష్మి అన్నారు. శుక్రవారం పురపాలక కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఇటీవల రాష్ట్రంలో గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ఇబ్బం దులు పడుతు అనారోగ్యాల పాలౌ అవుతున్న సందర్భంగా ఆమె పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ తదితరులు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ- వీపనగండ్ల

తూముకుంట వాగు నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం రోజు స్పెషల్ పార్టీ పోలీసులు పట్టుకొని చిన్నంబాయి పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిన్నంబావి ఏఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట వాగు నుండి అనుమతి లేకుండా తూముకుంట గ్రామానికి చెందిన రాజు ,శేఖర్ ట్రాక్టర్ ద్వారా ఇసుకను చిన్నంబావి మండలానికి తరలిస్తుండగా పోలీసులకు సమాచారం తెలియడంతో ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని, రాజు, శేఖర్ పై చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

రైతు పండగ సదస్సు జయప్రదం చేయండి.

నవతెలంగాణ -ఆత్మకూర్

నేడు మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు రైతు పండుగ సదస్సు ను జయప్రదం చేయాలని ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు కోరారు. శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహం నందు విలేకరుల సమావేశంలో మండల నాయకులు మాట్లాడుతూ.. ఈ సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రులు దామోదర్ రాజనర్సింహ వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరమేష్, మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, ఖాజన్న, గణేష్, వినయ్ కుమార్ రెడ్డి విజయలక్ష్మి, మొబైల్ ఖాజ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవ తెలంగాణ -వీపనగండ్ల

విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని తాసిల్దార్ వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను, ప్రభుత్వ హాస్టల్ తాసిల్దార్ వరలక్ష్మి శుక్రవారం సందర్శించారు . విద్యార్థులకు తీసుకువచ్చే కూరగాయలను, గుడ్లు నిత్యవసర సరుకులను పరిశీలించారు. నాణ్యత ఉన్నటువంటి తాజా కూరగాయలను తీసుకురావాలని, నిత్యవసర సరుకులను పరిశీలించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని నిర్వాహకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ, అరుణ తదితరులు పాల్గొన్నారు



మిషన్లు పని చేయకుండా

వడ్ల కొనుగోలు ఎలా సాధ్యం

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్



నవతెలంగాణ- వనపర్తి

ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో సీమశాతాన్ని గుర్తించే మిషన్లు పనిచేయడం లేదని, అవి పని చేయకుండా వడ్ల కొనుగోలు ఎలా సాధ్యం అవుతుందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం డి జబ్బార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వనపర్తి జిల్లా పరిధిలోని తాడిపర్తి ఐకెపి సెంటర్, గోపాల్పేట ఐకెపి సెంటర్ సింగల్ విండోసెంటర్ ను రైతు సంఘం నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎం డి జబ్బార్ మాట్లాడుతూ ఐకెపి సెంటర్, సింగిల్ విండో సెంటర్లలో తెమ శాతం మిషన్లు సరిగా పనిచేయడం లేదని అన్నారు. ఇక్కడ ఉండే సెంటర్లలో మిషన్లో ఒడ్లు పోయకుండా ఆన్ చేసి చూస్తే ఎనిమిది పాయింట్లు తొమ్మిది పాయింట్లు చూయిస్తున్నదన్నారు. జీరో సూయిస్తలేదన్నారు. సెంటర్లలో సరైన టార్పాలిన్ కవర్లు లేవని, సెంటర్ కు రెండు మూడు టార్పాలిన్లు మాత్రమే అధికారులు ఇస్తున్నారన్నారు. అకాల వర్షాలు వచ్చే పరిస్థితులు ఉన్నందున సెంటర్లకు కవర్లు ఎక్కువ ఇవ్వాలని, కొన్ని సెంటర్లలో 41 కేజీ 300 ,400 గ్రాములు ఎక్కువ వడ్లు తోకం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కువ తూకం చేయడంతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి అధికారులు స్పందించి 41 కేజీ కన్నా ఎక్కువ ఎవరు కూడా పెట్టవద్దని అధికారులు సెంటర్లవారితో మాట్లాడి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. వడ్లు కాంటా అయిన వెంటనే లోడు ఎత్తాలని, కొన్ని సెంటర్లలో ట్యాబుసరిగా ఎంట్రీ చేయనందన రైతులకు వారం పది రోజులకు అకౌంట్లో డబ్బులు పడుతున్నాయని చెప్పారు. అధికారులు స్పందించి రైతులకు రెండు, మూడు రోజుల్లో డబ్బులు అకౌంట్లో పడేవిధంగా చూడాలని, రైతులకు సన్న వడ్లకు క్వింటాల్కు 500 బోనస్ ఇస్తున్నందున లావు ఒడ్లకు కూడా 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శిపరమేశ్వరాచారి, రైతులు కురుమన్న, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి,ఉమాదేవి ,వెంకటమ్మ ,లక్ష్మికళ ,మోహన్,శ్రీనివాసులు,హుస్సేన్, నారాయణ, వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగ సదస్సుకు పకడ్బందీగా ఏర్పాట్లు :కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి



శనివారం మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండగ సంబరాల సదస్సుకు జిల్లా నుంచి బయలు దేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి రైతు పండుగ సంబరాలకు తరలి వెళ్లే రైతులకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30న మహబూబ్నగర్లో నిర్వహించే రైతు పండుగ సంబరాలకు సీఎం ఏ రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో, సదస్సుకు బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామాల నుంచి రైతులు బయలుదేరేందుకు బస్సుల్లో ఏర్పాటు చేయా లని, వారికి ప్రయాణానికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఎంఏవోలు నోడల్ అధికారులుగా ఉంటారని ఆదేశించారు. రైతులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా, సదస్సును విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పిసిఓ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్టీసీ డిఎం, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో ఆహారం అందించాలి

-జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి



ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర ఏ, బి వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట చేసేటప్పుడు తర్వాత వంటగదిని శుభ్రపరచుకోవాలని వంట చేయుటకు, త్రాగడానికి ఫిల్టర్ నీళ్ళు మాత్రమే వాడాలని బియ్యం, కూర గాయలు ఇతర సరుకుల నాణ్యతా విషయంలో రాజ పడొద్దు అన్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యా ర్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటా యని అన్నారు విద్యార్థులను కన్నబిడ్డల్లా మాదిరిగా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. తిఆహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ వనపర్తి



బ్యాంకుల్లో అందించే సేవలు ప్రతి ఒక్కరూ విశ్వసించదగినవని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) కౌశల్ కిషోర్ లు చెప్పారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యోగులందరికీ ఆర్థిక అక్షరస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా ఉండే లబ్ధిని వివరించారు. 20 రూపాయలతో కూడిన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనతో బీమా చేయించుకుంటే ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద బీమా సొమ్ము అందుతుందన్నారు. బీమా చేయించుకొని ధీమాగా ఉండాలని అన్నారు. స్మార్ట్ఫోన్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ భద్రత, డిజిటల్ సేవలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు డిజిటల్ లావాదేవీల పద్ధతులతో పాటు, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఖాతాదారులకు వివరించారు సమావేశంలో అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి, ఎస్ఎస్ టి డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి, శాఖల అధికారులు, పాల్గొన్నారు.

'2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశ నిర్మాణం లక్ష్యం '





నవతెలంగాణ వనపర్తి

2030 నాటికి బాల్యవివాహరహిత భారత దేశ నిర్మాణం లక్ష్యంగా భారత ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్డిఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి వనపర్తి, గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలో చేపట్టిన అవగాహన కార్యక్రమాలను ఉద్దేశించి శుక్రవారం చిన్న మతామస్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' (బాల్య వివాహ రహిత భారత్) ప్రచారాన్ని న్యూఢిల్లీలో ప్రారం భిస్తున్న నేపథ్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ర్యాలీలు, ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహిస్తోం దన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లాను బాల్య వివాహ రహితంగా" చేయాలని తీర్మానించారన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అనేది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో భాగమని, ఇది బాలల రక్షణ హక్కుల కోసం పనిచేస్తున్న 250కి పైగా ఎన్జీవో పార్టనర్ల జాతీయ కూటమిలో ఒకటని తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' ప్రచారాన్ని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో ప్రారంభించిందన్నారు. జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ర్యాలీలు, ప్రతిజ్ఞా కార్యక్ర మాలతో జిల్లా యంత్రాంగం సన్నద్ధమైందన్నారు. దేశ వ్యాప్తంగా 400కు పైగా జిల్లాల్లో పని చేస్తున్న 250కి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవో పార్టనర్ల జాతీయ నెట్వర్క్ జస్ట్ రైట్స్ పర్ చిల్డ్రన్ (జేఆర్ సి) కూటమిలో పార్టనర్ గా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గ్రామస్తులు, గ్రామ పెద్దలు, చైల్డ్ మ్యారేజ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (సీఎం పీవో), ఆశా వర్కర్లు, జిల్లా వ్యాప్తంగా అంగన్ వాడీ కార్యకర్తలు, ఉపాధ్యా యులు, మహిళలు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బాల్య వివాహాలను నిర్మూలించడానికి మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి నవంబర్ 27న ప్రకటించిన 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' ప్రచారానికి ప్రతిస్పందనగా జిల్లాలో ఈ కార్యక్ర మాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. వనపర్తిలో ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 1600 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. వనపర్తి జిల్లా లో వివిధ చోట్ల మొత్తం 25600 మంది బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహిం చామని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వ హించగా ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రెటరీ గంటా కవిత పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రెటరీ రవి కుమార్ యాదవ్ బచ్ పన్ బచావో ఆందోళన్ సంస్థ వనపర్తి జిల్లా కోఆర్డి నేటర్ ఎడ్విన్, గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కొమ్మ చంద్రశేఖర్, జిల్లా ఇన్‌ఛార్జ్ కోఆర్డినేటర్ కన్నన్ రాజ్, సీనియర్ స్టాఫ్ శ్రీలక్ష్మి, సోషల్ మొబిలైజర్స్ రాజ శేఖర్,పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

-కృష్ణవేణి హైస్కూల్లో గ్రీన్ డే

నవతెలంగాణ పెబ్బేరు



ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి అని శ్రీ కష్ణవేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాఘువేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం శ్రీ కృష్ణవేణి హై స్కూల్ పెబ్బేరు నందు నర్సరీ టు సెకండ్ క్లాస్ విద్యార్థులు చేత గ్రీన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర గౌడ్ , పిఈటి అనిల్ హరీష్ ఉపాధ్యాయురాలు మహాలక్ష్మి సల్మా పద్మ శశికళ ప్రవళిక కల్పన తేజ జ్యోతి అంకిని పాల్గొన్నారు.

పంటకాలువ ఏర్పాటుకు ఎమ్మెల్యే క్షేత్ర పరిశీలన

- సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశం

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం బుద్ధారం రైట్ కెనాల్ పామిరెడ్డిపల్లి గ్రామ శివారు నుంచి దొడగుంటపల్లి, చిన్న మందడి గ్రామాలకు సాగునీరు అందించేందుకు కావలసిన పంట కాలువ ఏర్పాటుకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆయా గ్రామాల రైతులతో కలిసి శుక్రవారం క్షేత్ర పరిశీలన చేశారు. ఈ కాలువ ఏర్పాటుతో పామిరెడ్డిపల్లి, ముందర తండా, చిన్నమందడి, దొడగుంటపల్లి గ్రామాలకు సంబంధించిన పలు కుంటలకు సాగునీరు చేరుతుందని దాంతో 300 పై చీలుకు ఎకరాలకు సాగునీరు అందు తుందని ఈ కాలువ ఏర్పాటుకు పెద్దమనుసుతో రైతులు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. కాలువ ఏర్పాట్లో కోల్పోయిన భూమికి సైతం ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందిస్తామని రైతులెవరు అధైర్య పడకూడదని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా కాలువ ఏర్పాటుకు పూర్తిస్థాయి సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, పామిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య, చీకరుచెట్టు తండా గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు దొడగుంటపల్లి వెంకటేశ్వర రెడ్డి, పామిరెడ్డిపల్లి మధిర శ్రీశైలం, చందు, భాస్కర్ రెడ్డి, పాపిరెడ్డి, చిన్నమందడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ డి శ్రీనివాస్, వీరాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు చిట్యాల వెంకటయ్య, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలమూరుకుసీఎం రేవంత్ రెడ్డి రాక

- కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు

నవతెలంగాణ -వనపర్తి



మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సుకు రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమలలైనంత రెడ్డి హాజరు కానున్నారని, ఈ సదస్సులో రైతులకు వరాల జల్లు కురిపించనున్నారని కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు పండుగలో భాగంగా మహబూబ్ నగర్‌లో భారీ ఎత్తున వ్యవసాయ ప్రదర్శన ప్రభుత్వాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సు, బహిరంగ సభ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

మండల గ్రామీణ రైతుల సంఘం ఎన్నిక

నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక అయింది. పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షునిగా కేఎం భాష, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి పెరుమాళ భాస్కర్, ప్రచార కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఆనంద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి నాయుడు వివిధ మండలాల అధ్యక్షులు పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణితం పై టాలెంట్ టెస్టులు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణంలో తెలంగాణ గణితం ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం రోజు గణితంపై టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. టెస్టులో 23 మంది విద్యార్థులు 23 మంది విద్యార్థు పాల్గొనడం జరిగింది. మీడియంలో ఇంగ్లీష్ మీడియంలో వీపనగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు మనోజ్ ,అశోక్, కల్వరాల ఉన్నత పాఠశాల అభినవ్, తెలుగు మీడియంలో గోవర్ధనగిరి జెడ్ పి హెచ్ ఎస్ చరణ్ బొల్లారం జడ్పీహెచ్ఎస్ నందిని కల్వరాల జెడ్పిహెచ్ఎస్ వెంకటేష్ విద్యార్థులు మండల స్థాయిలో మొదటి స్థానం సాధించారు. ప్రతిభ కనబడచిన విద్యార్థులకు ఎంఈఓ నరసింహ బహుమతులు అందజేశారు. గణిత ఫోరం ఉపాధ్యాయులు ఆనంద్ రెడ్డి మధుసూదన్ గుప్త, బక్కన్న శ్రీనివాసులు , జ్యోతి తదితరులు పాల్గొన్నారు

రైతు పక్షపాత ప్రభుత్వం

- మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు



రైతు పక్షపాత ప్రభుత్వమని మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు వ్యవసాయం మార్కెట్ యార్డులో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యం లోని ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తూ రైతుల ప్రయోజనాల కోసం పనిచేస్తుంది అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు రుణమాఫీ అమలు చేసిందని, వరి ధాన్యానికి బోనస్ గా 500 రూపాయలు చెల్లించడం వల్ల రైతులకు మేలు చేస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి రైతు సంబరాలు కార్యక్రమాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నిర్వహిస్తుంది అన్నారు. శనివారం ముఖ్యమంత్రి పాల్గొనే రైతు సంబరాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి దీక్షదివస్ కి బయలుదేరిన పెబ్బేరు శ్రేణులు

పెబ్బేరు: దీక్షా దివస్ కార్యక్ర మానికి పెబ్బేరు మండలం పట్టణం నుండి గులాబీ శ్రేణులు తరలి వెళ్ళినట్టు మండల పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు వనం రాములు దిలీప్ కుమార్ రెడ్డిలో తెలిపారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మెన్ కరుణ శ్రీసాయినాథ్ వచ్చే చైర్మెన్ కర్రే స్వామి కౌన్సిలర్లు ఎలా_రెడ్డి ,రామకృష్ణ ముఖ్య నాయ కులు వెంక టేష్ ,రాజ శేఖర్, వనంగోవిందమ్మ ,సోషల్ మీడియా అధ్యక్షులు వడ్డె రమేష్ ,మధు, మొగులన్న, నాదమన్నా ,వెంకటయ్య, రమేష్‌గౌడ్ ఆనంద్, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

సాగునీరు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- చంద్రసాగర్ నీటిని విడుదల



నవతెలంగాణ-అచ్చంపేట

చంద్రసాగర్ ప్రాజెక్టు రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. శుక్రవారం అచ్చంపేట మండలంలోని చంద్రసాగర్ నుంచి రైతులకు పంట సాగు కోసం నీటి విడుదల చేశారు. సాగుకోసం వీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతును రాజు చేయడమే లక్ష్యంగా రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. చంద్రసాగర్ కింద 1500 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని, రబీ సాగుకై 560 ఎకరాలకు నీరు విడుదల చేశామన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసాయని చెరువులు, కుంటలు నీటితో కలకలలాడుతున్నాయన్నారు. చంద్రసాగర్‌ను టూరిజం అబ్బుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు దీనిపై మంత్రి జూపల్లితో మాట్లాడి త్వరలోనే పనులు జరిగే విధంగా చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాన్ని ఒక పర్యాటక కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇరిగేషన్ ఇంజనీర్లు ఇక్కడ మరమత్తుకుగాను 15 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని తమ దృష్టికి రాడవం జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో మాట్లాడి త్వరలోనే నిధులు సాంక్షన్ అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి దిశలో తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఎడ్యుకేషన్, ఇండస్ట్రీ, హెల్త్, పై దృష్టి సారిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాలసీతలీకరణ చైర్మన్ నరసయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ మంత్రియ నాయక్, రామనాథం, కాశన్న యాదవ్, ఇరిగేషన్ డీఈ బాలస్వామి, ఏఈ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిమడుగు క్షేత్రాన్ని దర్శించుకున్న ఈఎస్‌డీ ఉన్నతాధికారి విజయ భాస్కర్ గౌడ్



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల అటవీ ప్రాంతంలో ప్రసిద్ధమైన మద్దిమడుగు, ఉమామహేశ్వర క్షేత్రాలను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రానిక్ సర్వీస్ డెవలప్‌మెంట్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి విజయభాస్కర్ గౌడ్ అన్నారు. శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రసిద్ధిగాంచిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయాన్ని, శ్రీశైలం ఉత్తర ద్వారంగా ఖ్యాతిగాంచిన ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఏవో విజయ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రసిద్ధిగాంచిన మహిమాన్వితమైన మద్దిమడుగు, ఉమామహేశ్వర క్షేత్రాలను దర్శించుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఇక్కడి ప్రకృతి రమణీయత ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చిందన్నారు. మద్దిమడుగు క్షేత్రంలో నూతనంగా ప్రారంభించబడిన నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళం అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ దేశవత్ రాములు నాయక్, ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, సిబ్బంది నాగరాజు తదితరులు వారిని ఆహ్వానించి స్వామివారి దర్శనం అనంతరం ఆశీర్వచనం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మీసేవ నిర్వాహకులు కేఎల్.నారాయణరావు, పులిజాల బాల ప్రసాద్, ఆంజనేయులు, గజ్జె బాలరాజు గౌడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

నవతెలంగాణ-వెల్దండ

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న భోజన వసతిని పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యవంతంగా అందించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రధానంగా శుభ్రమైన వాతావరణంలో వంటలు వండించే విధంగా కృషి చేయాలని సూచించారు. భోజనానికి కావాల్సిన ముడి సరుకుల నిర్వహణలో శుభ్రత పాటించాలన్నారు. వంటగదులు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. ప్రధానంగా వంటలకు వాడే వంట సామాగ్రిని జాగ్రత్తలతో నిలువ ఉంచి నాణ్యమైన భోజనం



విద్యార్థులకు అందించేందుకు ఉపాధ్యాయులతో పాటు ఉంటా ఏజెన్సీ నిర్వాహకులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్న తరుణంలో వంట ఏజెన్సీ నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ వంటలు ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో, వసతి గృహాలలో భోజనం వసతి నిర్వహణపై పాఠశాలలు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వానికి తగు నివేదిక అందించనున్నట్లు



విద్యాశాఖ చైర్మన్ ఆకునూరు మురళి పేర్కొన్నారు. విద్యాశాఖ కమిషనర్ వెంట ఇన్చార్జి డీఈఓ రాజేశ్వర్ రావు, వెంకటేశ్వర శెట్టి, మండల విద్యాధికారి చంద్రుడు, మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్, సుగుణ, పావని, స్రవంతి తదితరులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ మండలం మీదుగా జాతీయ రహదారి ఉండడంతో ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. పలు రకాలుగా వాహనదారులకు హెచ్చరికలు జారి చేస్తూ ప్రమాద స్థలాలను గుర్తించి వేగాన్ని నియంత్రించడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తుంటారన్నారు. ప్రజల సైతం పోలీసులకు సహకరించి రక్షణ పొందాలని పేర్కొన్నారు. డీఎస్పీ వెంట సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలి

- జనవిజ్ఞాన వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని జనవిజ్ఞాన వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలలలో 18వేలమంది విద్యార్థులు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను రాశారన్నారు. అన్ని మండలాలలో మండలస్థాయి చెకుముకి సైన్ సంబరాలని విజయవంతంగా పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చారన్నారు. జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విడుదల చేసి మాట్లాడుతూ జన విజ్ఞాన



వేదిక జిల్లాలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి జన విజ్ఞాన వేదిక చేసేకృషి అభినందనీయమన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు సైన్స్ పై అధ్యయనం పెంచే కార్యక్రమాలలో జన విజ్ఞాన వేదిక ముందుంటుందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ, దృక్పథం, అలవర్చుకోవాలని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ మా పిల్లలకు విజ్ఞాన దాయకమైన మెసేజ్‌నివ్వడం, ద్వారా జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబురాలు మా విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఇంగ్లీష్ మీడియం జడ్పీహెచ్ఎస్ కల్వకోల్, పెద్దకొత్తపల్లి మండలం, తెలుగు మీడియం నుంచి జడ్పీహెచ్ఎస్ కొండనాగుల, ప్రైవేట్ పాఠశాల నుంచి కేకే రెడ్డి హై స్కూల్, తెలకపల్లి రెసిడెన్షియ విద్యార్థులు, టీజీఎంఆర్ఎస్(జీ-1) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీళ్లు డిసెంబర్ 14, 15, 16న ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలలో పాల్గొనాలని తెలిపారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, జిల్లాస్థాయిలో పాల్గొన్న మండల విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్, కార్యదర్శి రమణ, జిల్లా కోశాధికారి వెంకటయ్య, ఉపాధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి, బలరాం, జిల్లా సైన్స్ ఫోరం ఉపాధ్యక్షులు తిరుపతయ్య, మెడికల్ డిపార్ట్‌మెంట్ నుంచి కూన గోవర్ధన్, జిల్లా ఎక్సైజ్ అధికారులు, తెలకపల్లి, నాగర్‌కర్నూల్ కన్వీనర్లు విజయభాస్కర్, సతీష్, అన్ని మండలాల నుంచి వచ్చిన గైడ్ టీచర్లు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీడిన అటెండర్ జగదీశ్వర్ మర్డర్ మిస్టరీ

- ప్రియుడితో కలిసి హత్య చేసిన భార్య
- సహకరించిన ఐదుగురి రిమాండ్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్ / బిజినపల్లి

ఎట్టకేలకు అటెండర్ జగదీశ్వర్ మర్డర్ మిస్టరీ వీడింది. ప్రియుడుతో కలిసి కట్టుకున్న భర్తను హత్య చేసిన భార్య. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం కేఎస్ఐ కాలువ వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనపై శుక్రవారం నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూడుకుర్తి గ్రామానికి చెందిన జగదీష్, కీర్తి ఇద్దరు భార్యాభర్తలు. వీరికి 2011లో ప్రేమ వివాహం జరిగింది. వీరికి 12 ఏళ్ల కుమారుడు సాయి అక్రంత్, 19ఏళ్ల కూతురు శరణ్య ఉన్నారు. తండ్రి లక్ష్మయ్య టీచర్‌గా పనిచేస్తూ చనిపోగా మృతునికి అటెండర్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అతని భార్య కీర్తి కల్వకుర్తికి చెందిన ఎస్‌బీఎం రియల్ ఎస్టేట్ సంస్థలో సేల్స్ మెన్‌గా పని చేయుటకు వెళ్ళింది. అక్కడ గుడ్ల నర్వ గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. దీంతో ఇరు కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఊరు పెద్దమనుషుల సమక్షంలో నచ్చచెప్పిన కీర్తి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఎలాగైనా తన భర్త జగదీష్‌ను అడ్డు తొలగించుకోవాలని పథకం రచించింది. ఈనెల 24న దేవుని దర్శనం పేరిట తన అత్తగారి ఇంటికి తూడుకుర్తి తీసుకువెళ్ళింది. ప్రియుడు నాగరాజుతో మందు కలిపిన కల్లు తెప్పించి భర్త జగదీష్‌కు తాపించింది. స్పృహ కోల్పోయిన తర్వాత జగదీష్‌ను తీసుకొని సాయిన్‌పల్లి పక్కన ఉన్న కేఎల్ఐ కాలువ వద్దకు తీసుకువెళ్లి ప్రియుడు అతని స్నేహితుల సహాయంతో హత్య చేసి అందులో పడేశారు. మరుసటి రోజు 25వ తారీకు కేఎస్ఐవలో మృతదేహం కనిపించిందని స్థానికులు బిజినపల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నారు. మృతుడి తరపు వారు ఫిర్యాదు చేయడంతో భార్య కీర్తిని అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసింది తానేనని అంగీకరించింది. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసులకు తెలిపింది. ఈ కేసులో శుక్రవారం నిందితులను కీర్తి, నాగరాజు, సాయికుమార్, పద్మ వారికి సహకరించిన కుట్రలో భాగమైన సొప్పరి శివ, సుధాకర్లను అరెస్టు చేశారు. రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మోహన్ త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. శారీరక సుఖానికి అలవాటు పడి కుటుంబాలను నాశనం చేసుకోకూడదని జిల్లా ప్రజలకు డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు సూచించారు.

నేడు ప్రభుత్వ పాఠశాలల బంద్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుంచి ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాశరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్ళు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజాన్‌తో అస్వస్థకు గురవుతున్నారన్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. అలాగే ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. శనివారం జరిగే రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు వారు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, తరుణ్, సుల్తాన్, రామకృష్ణ పాల్గొన్నారు.

జాతీయ సేవాపథకంలో భాగంగా పశువైద్య శిబిరాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

జాతీయ సేవా పథకంలో (ఎన్ఎస్ఎస్) భాగంగా నిర్వహించే పశువైద్య శిబిరాలను పశుపోషకులు వినియోగించుకోవాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ జీవీ.రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీవీ.నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం, పశువైద్య కళాశాల, రాజేంద్రనగర్ హైదరాబాద్, పశువైద్య, పశుసంవర్ధక శాఖ, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ పాడి పరిశ్రమాభి వృద్ధి సహకార సమాఖ్య వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో (ఎన్ఎస్ఎస్) భాగంగా నిపుణులైన ఆధ్యాపక బృందం, పశువైద్యులు డిసెంబర్ 1 నుంచి 7 వరకు కల్వకుర్తి పరిసర ప్రాంతాలలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలు దిగువ తెలిపిన ప్రకారం ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి నిర్వహిస్తారని తెలిపారు. కావున ఈ సదవకాశాన్ని పశుపోషకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. పశువైద్య శిబిరంలో నిర్వహించబడు కార్యక్రమాలు వ్యాధిగ్రస్త పశువులకు చికిత్స పశువులలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ-చికిత్సలు నిర్ధారణ పరీక్ష లు వివిధ రకాల శస్త్ర చికిత్సలు నట్టల నివారణ(దూడలకు, దేశవాళి కోళ్లకు) మందులు వ్యాధి నివారణ టీకాలు పశు పోషణ, సంరక్షణపై అవగాహన పశుగ్రాసాలపై సమాచారం పాఠశాల విద్యార్థులకు సంక్రమిత (జోనోటిక్) వ్యాధులు కల్తీ పాలను గుర్తించటంపై అవగాహన కల్పిస్తారన్నారు.

రాష్ట్రస్థాయి చెకిముఖి పోటీలకు గిరిజన విద్యార్థుల ఎంపిక

బల్మూరు : మండల పరిధిలోని గిరిజన బాలుర వసతి గృహం ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌డబ్ల్యూఓ రాములు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వసతి గృహంలో విద్యార్థుల సమావేశం నిర్వహించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెకుముకి పోటీలకు ఎంపికైన విద్యార్థులను తోటి విద్యార్థులు కూడా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించబడిన చెకిముఖి టాలెంట్ టెస్టులో గిరిజన బాలుర వసతి గృహం కొండనాగుల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎం.అరుణ్ కుమార్ పదో తరగతి, డి.స్వామి ఎనిమిదో తరగతి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరిని వసతి గృహ సంక్షేమ అధికారి పాలాది రాములు విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది కే.పర్వతాలు, ఏ.రాజు పాల్గొన్నారు.



'పేదలకు ఆపద్బాంధవుడు తలసాని అనిల్ రెడ్డి'



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఎంతో మందికి ఆపద్బాంధవుడుగా నిలుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన సాటు చిన్న భీమయ్య(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ ఆర్థికసాయం కింద రూ.5 వేలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు టి.రవీందర్ గౌడ్ తనవంతుగా రూ.2 వేలు మొత్తం రూ.7వేలు వారి కుటుంబ సభ్యులకి కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత.. కేసు నమోదు

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ ఉమ్మడి మండల పరిధిలోని ఎర్రవల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టి వేసినట్లు వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రవెల్లి వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ఎర్రవెల్లి తండాకు చెందిన రాంపాల్ నాయక్‌కు చెందిన ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కురుమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేసి కోర్టు నందు డిపాజిట్ చేయనున్నట్లు ఎస్ఐ కురుమూర్తి హెచ్చరించారు. ఇసుక వహదారులు మరోసారి దొరికితే వారిపై కేసు చేయడంతో పాటు వారిని జైలుకు తరిస్తామని హెచ్చరించారు.

ఆన్‌లైన్ మోసాలను అరికట్టడం మన బాధ్యత

- జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పిల్లలపై ఆన్‌లైన్ మోసాలను అరికట్టడం మన సమిష్టి బాధ్యత అని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మిని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన అధికారుల సమవేశంలో వారు మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు సోషల్ మీడియాకు బాగా అలవాటు పడ్డారని, సంబంధం లేని వ్యక్తులతో కొత్త పరిచయాలు చేసుకొని మోస పోవడమే కాక. అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ట్రోల్ ఫ్రీ నంబర్లు 100, 1098, 181, 15100 లకు కాల్ చేయాలని కోరారు.



సైబర్ క్రైమ్ సమాచారమైతే 1930ను గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. అనంతరం సైబర్ క్రైమ్ రవి కుమార్ మాట్లడుతూ 2020 నుంచి ఆన్‌లైన్ సైబర్ క్రైమ్‌లు పెరుగుతున్నాయని, 2020లో 50వేలు ఉంటే, 2022లో 65,300 కేసులు నమోదు అయ్యాయన్నారు. ఒక నాగర్‌కర్నూల్ జిల్లాలోనే రూ.3 కోట్ల యాభై లక్షలు సైబర్ క్రైమ్ వల్ల పోగొట్టుకున్నారన్నారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ 24 రకాలుగా జరుగుతున్నాయని, అది కేవలం డబ్బుకోసం కాకుండా చైల్డ్ ట్రాఫికింగ్ మీద జరుగుతున్నాయని తెలిపారు. మనకు వాట్సప్‌లో వచ్చే మెసేజ్‌లో ఏపీకే ఫైల్ ఓపెన్ చేయరాదని, దానిపైన పూర్తిగా అవగహన కలిగి ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ విషయాలలో చదువుకున్న వారే ఎక్కువ మోస పోతున్నారన్నారు. ముఖ్యంగా పిల్లలు గోగుల్‌లో సర్చ్ చేసే పిల్లలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌వీకే డైరెక్టర్ వై.లక్ష్మణరావు, డీసీపీఓ శ్రీశైలం, సఖి సెంటర్ సునిత, బాలల సంక్షేమ సమితి సభ్యులు జంగిటి విష్ణు, ప్రసన్న, లక్ష్మయ్య వివేకనంద సభ్యులు సంపత్ కుమార్, ఉపాధ్యాయ నుంచి వేంకటేశ్వర శర్మ కోనేరు సంస్థ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు, శ్రీనివాస్ యాదవ్, ఎస్‌వీకే కో-ఆర్డినేటర్ తీర్పల్, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ మౌనిక, భరోసా కేంద్రం శ్రీలత, షీటీం వెంకటయ్య, హెచ్‌టీయూ శర్మ, డీసీపీయూ బృందం మధుబాబు, వేణు, సంతోష్, మల్లేష్, కవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : తహసీల్దార్

- విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ రామకృష్ణయ్య, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంఈఓ సత్యనారాయణ శెట్టి అన్నారు. మండలంలోని గొరిట ప్రాథమిక పాఠశాలలో వాంతులు చేసుకున్న నలుగురు విద్యార్థులను శుక్రవారం వైద్య బృందం పరీక్షించింది. గురువారం పాఠశాలలో టమాటా రైస్ తిన్న విద్యార్థులు వాంతులు చేసుకున్న విషయం తెలిసిందే. మండల కేంద్రానికి చెందిన వైద్య బృందం తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం వరకు ఉండి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. నాణ్యమైన భోజనం వండి పెట్టాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు వంట ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు.



అంతకుముందు విద్యార్థులకు వైద్యం పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని నిర్ధారించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

హత్య కేసులో ..

నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

హత్యా నేరం రుజువైనందున నేరస్తులు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారగార జైలు శిక్షతో పాటు12 వేల రూ. జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ 29 నవంబర్ 2024 న తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే .. నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంఘం బండ కెనాల్ లిఫ్ట్ దగ్గర ఒక శవం కాలుతున్నదని ఫిర్యాదు దారుడు 29 మార్చి 2021న కావాలి రాము తండ్రి హన్మంతు అనే వ్యక్తి పోలీసులకు తెలపగా గుర్తు తెలియని మృతదేహంగా అప్పటి మక్తల్ ఎస్సై రాములు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ శివకుమార్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి మృతదేహం దగ్గరికి వెళ్లి చూడగా శవం పూర్తిగా కాలిపోయి గుర్తుపట్ట లేకుండా శవం ఉన్నదని, చుట్టు పరిసర ప్రాంతాలను పరిశీలించగా ఎవరో ఒక ఆడ మనిషిని చంపి 28 మార్చి 2021 రాత్రి శవాన్ని కాల్చి ఉంటారని, చుట్టుపక్కల వెతకగా ఒక తాళం చేయి దొరికిందని దాని ఆధారంగా మక్తల్ మండలంలోని చుట్టుపక్కల గ్రామంలో ఎవరైనా మహిళ కనిపించకుండా పోయిందన్న కోణంలో దర్యాప్తు చేయగా చిట్యాల గ్రామంలో ముడుమల్ లింగమ్మ భర్త కీ.శే.హనుమంతు వయస్సు 43 సం.లు అనే మహిళ ఇల్లు తాళం ఉందని రెండు రోజుల నుంచి ఇంటికి రాలేదని చుట్టుపక్కల ఇంటి వారు తెలుపగా ఆ తాళం చెవితో ఇల్లు తాళం తీయగా ఓపెన్ అయిందని మృతురాలు ఏ-1 ఏలె విష్ణు తండ్రి వెంకట్రాములు వయస్సు 40 సం.లు మక్తల్ టౌన్, ఏ-2 కట్రేనోల అంజమ్మ భర్త లేట్ లక్ష్మన్న వయస్సు 49 సం.లు పంచ దేవ్ పాడు, మక్తల్ మండలం. ముగ్గురు మక్తల్ సంతలో పాతపరిచయంతో కలుసు కొని మాట మాట కలుపుతూ మృతురాలి ఒంటి పై ఉన్న బంగారు వెండి వస్తువులను ఎలాగైనా తీసుకోవాలనే దురుద్దేశంతో 28 మార్చి 2021 నాడు సాయంత్రం కల్లు దుకాణం దగ్గర కల్లు, మద్యం తీసుకొని సంగం బండ రోడ్ కెనాల్ లిఫ్ట్ దగ్గర మద్యం సేవించగా మృతురాలు మత్తులో ఉండగా ఏ-1,ఏ-2 ఇద్దరు కలిసి ఆమె తలపై బండ రాయితో మోది చంపి ఆమె ఒంటిపై ఉన్న రెండు బంగారు చెవి కమ్మలు, పుస్తెల గుండ్లు, కాల కడియాలు, పట్టిలు తీసుకొని మృతదేహాన్ని అక్కడే కాల్చి వేశారు. నాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు సిఐ, శివ కుమార్, శంకర్ లు ఇన్వెస్టిగేషన్ చేయగా అప్పటి సీఐ సీతయ్య కోర్టులో ఛార్జ్ షీట్ వేశారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. కోర్టు లైజానింగ్ అధికారి ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు భీమ్ రాజ్, కబీర్లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తులు ఇద్దరి పై నేరం నిరూపణ అయినందున శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప లను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా దుర్బుద్ధితో డబ్బులు సంపాదించాలని ఆలోచిస్తే చట్టం తన పని తాను చేసుకుంటుందని ఈ కేసులో రుజువైనట్లు తెలుస్తోంది.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్



నవతెలంగాణ - క్రిష్ణా

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని గుడబల్లూర్, ముడుమాల్, కృష్ణ జడ్పీ హైస్కూల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది పరిశుభ్రత, వంట పాత్రలు ,కూరగాయలు, సరుకులు, కోడిగుడ్లు నాణ్యతగా ఉన్నాయా లేదా పరిశీలించారు. ప్రతి రోజు చేసిన మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు అందిచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య , ఆయ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



నవతెలంగాణ - క్రిష్ణా

ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలాను మండల కేంద్రంతోపాటు హిందూపూర్, గురుజాల గ్రామంలో శుక్రవారం నిర్వహించారు, పౌర సరఫరా శాఖ అధికారి రషీద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశాలు మేరకు.. కళాకారాలు జానపదాలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో మహాలక్ష్మి, గృహ జ్యోతి, గృహలక్ష్మి, చేయూత తదితర పథకాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ఎంపీడీవో జానయ్యా కళాకారులు రవిశంకర్ ,కిరణ్, నరసింహ, బాలయ్య, లక్ష్మి, అరుణ, జ్యోతి, సుగుణ పాల్గొన్నారు.

'దీక్ష దివాస్'కు బయలుదేరిన నాయకులు



ఊట్కూర్ :

నారాయణపేట జిల్లా సింగారం చౌరస్తాలో పార్టీ కార్యాలయం దగ్గర జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమనికి ఊట్కూర్ మండల మాజీ జెడ్పీటీసీలు అశోక్ గౌడ్ , అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు అమీన్ పూర్ సుధాకర్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు బయల్దేరారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవ తెలంగాణ - నర్వ

విద్యుదాఘాతానికి గురై ఓ వ్యతి మృతి చెందిన సంఘటన నర్వ మండలంలోని సీపూర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి నర్వ ఎస్సై కుర్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మఖ్తల్ గ్రామానికి చెందిన నర్సిములు తండ్రి తిప్పన్న (24) కులము ముదిరాజ్,వృత్తి కూలీ అను వ్యక్తి నర్వ మండలం సీపూర్ గ్రామానికి చెందిన ఏర్పుల భీంరెడ్డి తండ్రి శ్రీనివాస రెడ్డి కొత్త ఇంటి నిర్మాణంలో భాగంగా పనికి వెళ్లి పని చేస్తున్న సమయంలో మధ్యాహ్నం12:30 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు వైర్లకు తగిలి విద్యుదాఘాతానికి గురై కింద పడ్డాడు. గమనించిన ఇంటి యజమాని ఏర్పుల భీంరెడ్డిని చికిత్స నిమిత్తం మఖ్తల్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి ఎడివెల్లి తిప్పన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఎల్ఓసీ అందజేత



నవ తెలంగాణ - నర్వ

నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన మండ్ల సాయన్న అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి రూ.4 లక్ష ల రూపాయల ఎల్ ఓసీ మంజూరు చేయించారు. శుక్రవారం మండ్ల సాయన్నకు టుంబ సభ్యులకు ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ ఓ సీ మంజూరు పత్రాన్ని మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, చేయించిన మక్తల్ ఎమ్మెల్యేకు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ - నారాయణపేట / మాగనూర్

సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం రూ. 10 వేల వేతనం అమలు చేయాలని అన్నారు. కోడిగుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు కల్పించాలని, ఇలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ అమరేంధర్ కృష్ణకు సమర్పించారు.

దామరగిద్దలో ..

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ మండల కార్యదర్శి జోషి హాజరై మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు ప్రతినెల బిల్లులు, జీతాలు ఇవ్వాలని, జీతాలు ఇవ్వక బిల్లులు ఇవ్వక అప్పులు చేసి పిల్లలకు అన్నం వండి పెడుతున్నారని అన్నారు. ఇంత చేసినా కూడా బిల్లులు ఇవ్వకపోగా అధికారులు వేధింపులు తీవ్రం చేస్తున్నారన్నారు. వెంటనే మధ్యాహ్న భోజనం కార్మికులకు జీతాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ జయరాములు కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికులు సుశీలమ్మ, ఉషన్నమ్మ, కాశమ్మ ,మమతా, అంజలమ్మ ,మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.





తహసీల్దార్‌కు వినతి..

మధ్యాహ్నం భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులు , పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మాగనూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ సురేష్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని , కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాగనూరు మండల కేంద్రంలో ఫుడ్ పాయిజన్ కారణంగా ఏజెన్సీ రద్దు చేయడం అన్యాయం అని ఆందోళన వ్యక్తం చేశారు. రద్దు చేసిన ఏజెన్సీని పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం నాయకులు మైముద, ఉమాదేవి, సుమిత్ర, దండులక్ష్మి, సారా, గంగమ్మ, శాంతమ్మ, తిప్పమ్మ, నాగేంద్రమ్మ, మారెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'దీక్షాదివస్' విజయవంతం

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న సింగారం చౌరస్తా వద్ద బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 29, 2009 న యావత్తు తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచిత మైన దినం. కేసీఆరో చచ్చుడో... తెలంగాణ వచ్చుడో అని గర్జించి కేసీఆర్ నాడు ఆమరణ నిరాహర దీక్ష చేపట్టిన చారిత్రాత్మకమైన రోజు అని, 14 ఏళ్ల సుదీర్ఘమైన మలిదశ ఉద్యమం సాకారమైన రోజు అని, చావును సైతం లెక్క చేయకుండా కేసీఆర్ ఆమరణ నిరాహార రక్ష చేపట్టడం ఫలితంగా, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు కారణంగా, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు వంట వార్పు, రైల్ రోకో, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలు చేయడం కారణంగా చేసేది ఏమీలేక నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని సరి పరిస్థితుల్లో దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిందన్నారు. 2004 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తామని, అప్పటి టీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకొని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేయడం వల్లనే 2004 నుంచి 2014 వరకు వందల మంది విద్యార్థులు, ఎంతో మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చింది. తొలిదశలో ఎంతో మంది పోరాడినా, మలిదశ ఉద్యమం చేపట్టి చావును సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుక రావడమే కాకుండా, పదేళ్ళ పాటు దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ యావత్తు నాలుగున్నర కోట్ల మంది ప్రజానికానికి తెలుసునని అన్నారు. అలాంటి మహనీయుడైన కేసీఆర్ ని ప్రతినిత్యం నీవు పూజించినా తప్పు లేదని, మళ్ళీ ఒక్కసారి ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరు వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు నారాయణపేట జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి కోటిరెడ్డి , మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా బీ ఆర్ ఎస్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దీక్ష దివస్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు ..

నవతెలంగాణ - క్రిష్ణా

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్ర మానికి బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం బయలుదేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేయడంతోనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాజ్ పాటిల్, వై శివప్ప, అంబ్రేష్, నరసింహ రెడ్డి, చెన్నయ్య గౌడ్, సంతోష్, సురేష్, కృష్ణ, రెడ్డి, శేఖర్ ఉన్నారు.

'అక్రమంగా తవ్విన గుంతను పూడ్చివేయాలి '

మహబూబ్‌నగర్ డెస్క్ : తమ ఇంటి వెనకాల ఉన్న ఖాళీ స్థలంలో అక్రమంగా తవ్విన గుంతను పూడ్చివేయాలని నారాయణ పేట జిల్లా , మండలం'బీ సింగారం గ్రామానికి చెందిన కొంకల్ ధనుంజయ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సింగారం గ్రామానికి చెందిన ఆయన గత కొన్ని ఏళ్లుగా మహబూబ్‌నగర్లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఏదైనా పని సందర్భంలో స్వగ్రామానికి వచ్చి వెళుతు నట్లు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం గ్రామానికి చేరుకొని ఇంటి వెనకాల పరిశీలించగా పెద్దగా తవ్విన గోతి కనిపించినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానికులు , చుట్టుపక్కల వారిని అడగగా లక్ష్మప్ప తండ్రి బలరాం చింతప్ప కుటుంబీకులు జేసీబీ సహాయంతో గుంత తవ్వినట్లు తెలిపారు. వెంటనే లక్ష్మప్ప ఇంటికి చేరుకొని ఆయన లేకపో వడంతో కుటుంబ సభ్యులను అడగగా మా నాన్న ముంబైకి వెళ్లినట్లు తెలిపారని పేర్కొన్నారు. ఇంటి వెనకాలే పెద్దగా గుంత తీయడంతో భవిష్యత్‌లో ఇంటితో పాటు తమకు ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గుంత తవ్విన విషయమై సింగారం పంచాయతీ సెక్రెటరీ శీను దృష్టికి తీసు కెళ్లగా నేనేం చేయాలి. మీరు మీరు మాట్లాడుకోండి. లేదంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి. తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారని పేర్కొనడం గమనార్హం. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కరించ వలసిందే మీరేగా అని ప్రశ్నించగా ఇలాంటి సమ స్యలు తమ పరిధిలో ఉండవు ఏదో రోడ్ల పైన చెత్త మురుగు కాలువల తదితర పనులు ఉంటాయని తెలిపారని తెలిపారు. దీంతో చేసేది ఏమీ లేక వినుతిరిగినట్లు వివరించారు. సమస్యను తెలిపే ందుకు వచ్చిన సదరు వ్యక్తిపై పంచాయతీ అధి కారిగా తనకు సంబంధంలేదని చెప్పడం పట్ల పలు అను మానాలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతా ధికా రులు స్పందించి తవ్విన గోతిని పూడ్చి వేయి ంచడంతో పాటు అక్రమంగా , తాము లేని సమయంలో తమకు తెలియకుండా గోతి తవ్విన కు టుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



రైతుని బూజు పట్టిస్తున్న ప్రభుత్వం : ఏఐపీకేఎస్

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ శుక్రవారం మహబూబ్ నగర్ లో జరిగే రైతు సదస్సుకు హాజరవుతున్న సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల భరత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి మాట్లాడుతూ రైతు సదస్సులతో రైతు రాజు ఎలా అవుతాడు, పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుండా రైతును అప్పుల పాలు చేస్తూ బూజు పట్టిస్తున్నరన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఎన్నికల సందర్భంగా రైతులకు, పేద ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండ ప్రభుత్వం కాలయాపన చేయడం రైతులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎలాంటిదో అర్థం అవుతుందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోగల అమిస్తాపూర్ లో మూడు రోజులపాటు రైతు సదస్సును ఏర్పాటు చేసి రైతు పండగ చేసుకోవాలని రైతుని రాజుని చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకుగాను 22లక్షల 37వేల రైతులకు 17,933 కోట్లు మాత్రమే మాఫీచేసి మిగిలిన 20 లక్షల మంది రైతులను ఆగం చేశారన్నారు. ఖరీఫ్ పంటలకు రైతు భరోసా వేయకుండా అప్పుడు ఇప్పుడు అంటూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులకు సదస్సులు, పండగలు కాదు, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారంగా పూర్తి స్థాయిలో ఋణ మాఫీ, ఖరీఫ్ (వానకాలం) రబీ (యాసంగి) రెండు పంటలకు సంబంధించిన రైతు భరోసా వెంటనే రైతు ఖాతాలాల్లో జమచేయుట ప్రకటించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిగా పూర్తి చేయుటకు సంపూర్ణమైన నిధులు కేటాయించాలని, వెనుకబడిన నారాయణపేట ప్రాంతాన్ని అభివృద్ధి పరచుటకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు పారిశ్రామిక కారిడార్ను ఏర్పాటు చేయాలన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు , బీ నారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నేటి బంద్‌ను విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్

నవ తెలంగాణ - నర్వ

ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు.. శనివారం నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే యం మహేందర్ పిలుపునిచ్చారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన ఘటన లాంటివి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో జరిగి చాలా చోట్ల విద్యార్థులు చనిపోయారని, అయినా విద్యాశాఖపై పర్యవేక్షణ లేకపోవడం తోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా కూడ విద్యాశాఖమంత్రి నియ మించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లిమళ్లి పునరావృతం అవుతున్నాయని, ప్రభుత్వమే దీనికి తక్షణ పరిష్కారం చూపాలని జిల్లాలో నిరసనగా నేడు అన్ని పాఠశాలలు బంద్‌కు సహకరించాలని కోరారు.

నవతెలంగాణ - నారాయణపేట



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు సీడీఎస్‌యూ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనానికి అధిక నిధుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా నేడు బంద్ కు పిలుపు నివ్వడం జరిగిందన్నారు . తదితర డిమాండ్ల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 30న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో బంధు ప్రకటించినట్లు పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్‌కు సహకరించాలని కోరారు.

మధ్యాహ్న భోజన పథకానికి వెయ్యి కోట్లు విడుదల చేయాలి

- కొమ్మల ప్రవీణ్ రాజ్

నవతెలంగాణ - గట్టు

ప్రభుత్వ పాఠశాలలో చదివేది మాత్రం బీసీ, ఎస్సీ , ఎస్టీ , మైనార్టీ విద్యార్థులు మాత్రమే వాళ్లకు సరైన ఆహారం అందించాలని, నిధులు లేకపోతే ప్రజలకి ఇచ్చే పథకాలను అవసరమైతే తగ్గించి పిల్లలకి సరైన పౌష్టికాహారం పెట్టాలని కొమ్మల ప్రవీణ్ రాజ్ అన్నారు. రూ.1000 కోట్లు విడుదల చేయటం ద్వారా ప్రభుత్వానికి రుణపడి ఉంటారన్నారు చదువుకుంటున్నటువంటి నిరుపేద కుటుంబాలకు సంబంధించిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వారి పిల్లలు మాత్రమే గవర్నమెంట్ స్కూల్లో గురుకుల స్కూల్లో చదువుతున్నారన్నారు . వాళ్లకు సరైన విద్యను అందించాలంటే వాళ్లకు సరైన నాణ్యమైన భోజనం కూడా తక్షణమే అందించాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ విద్యా వ్యవస్థ పైన దృష్టి పెట్టి విద్యార్థులకు ఏం కావాలో తెలుసుకొని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నిరుద్యోగి బిడ్డ ఇలా కల్తీ ఆహారం తిని చనిపోకుండగా వాళ్లకు పౌష్టికాహారం అందించి వాళ్ళని గొప్ప పొజిషన్లో పెట్టవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తక్షణమే ఈ విద్యా వ్యవస్థపై సమావేశం నిర్వహించి విద్యా వ్యవస్థను బాగు చేయవలసిందిగా తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా తరఫున డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రజలు మిమ్మల్ని ఏనాడు మూసి ప్రక్షాళన చేయమని అడగలేదు.. కానీ మీరే మా భవిష్యత్తు కోసం ఆలోచించి మూసి ప్రక్షాళన చేస్తున్నందుకు ధన్యవాదాలు కానీ.. అంతకంటే ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న విద్యా, వైద్య రంగాన్ని ప్రక్షాళన చేయాలని .. అధికారులను ఆదేశించి చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు.

రైతులకు ఏం చేశారని రైతు పండుగలు

- జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్

నవతెలంగాణ - క్రిష్ణా

రైతులకు ఏం చేశారని రైతు పండగలను నిర్వహిస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కున్సి గ్రామంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని వరికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి సన్నలకు మాత్రమే అని కొర్రి పెట్టడం ఏందని, రైతు భరోసా ఎప్పుడు వేస్తారు తెలియని స్థితిలో ఉన్న ప్రభుత్వం ఎందుకు రైతు పండుగలను నిర్వహిస్తుందని ప్రశ్నించారు. యావత్ తెలంగాణ రైతాంగానికి ఏం సమాధానం ఇస్తారని ప్రశ్నించారు, ఈ సందర్భంగా నాయకులు మజ్జిగ సురేష్, శ్రీనివాసులు, నల్లె నర్సప్ప, దండు రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
5
జోగులాంబ-గద్వాల
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

రైతు సంబురాలను విజయవంతం చేయండి

- జిల్లా వ్యవసాయ అధికారి సక్రియనాయక్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు సంబురాలను విజ యవంతం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ తెలిపారు. మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు అవగాహన సద స్సులు పంటలు అత్యధిక టెక్నాలజీతో ఎలా పండించాలి, ఎరువులు విని యోగం తది తర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జోగులంబ గద్వాల జిల్లా రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 45,202 మంది రైతులకు రూ.392.79 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు. 2024 సంవత్సరానికి 1,02,3 10 మంది రైతులకు రూ.2,271 ప్రీమియాన్ని ప్రభుత్వం చెల్లించడం వల్ల మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.23 కోట్లు అందిందన్నారు. జిల్లాలో 86 వేల ఎకరాలలో సన్న వరి రకాలు సాగు చేయడం జరిగిందని. సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో 2,500 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. వరి రైతులకు క్వింటానికి రూ.500 బోనస్‌గా ప్రభుత్వం ఇస్తుందని వరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవ తెలంగాణ - అయిజ రూరల్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే రైతు పండుగ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తు న తరలిరావాలని రైతు సంఘం నాయకులు మేకల నాగిరెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ ఎస్ ఎ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుల పనిముట్లు యంత్రంగాలు, ఎరువలు, సీడ్స్ పై రైతులకు గిట్టుబాటు ధరలు తదితరవాటిపై అవగాహన సదస్సుకు మహిళలు, రైతులు, రైతు కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం అధ్యక్షుడు మేకల నాగిరెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ బస్సులలో బయలుదేరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, సీనియర్ నాయకులు ఆర్. శ్రీధర్, దేవేందర్, ఫిరోజ్, మైనర్ బాబు, శాలి పైల్వాన్, ఆర్. కృష్ణ, భాష, రైతు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు అవగాహన సదస్సుకు తరలిన రైతులు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఆయా గ్రామాల రైతులు అవగాహనా సద్దాసు లో భాగంగా ఈ నెల 29వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం నిర్వహి ంచిన రైతు పండగ, రైతు అవగాహన సదస్సుకు మల్దకల్ మండలం నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివెళ్లారు. మండల వ్యవసాయ అధికారి కే. రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలకు సంబం ధించి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆవిష్కరణలు, యాంత్రీకరణ, విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అన్నింటిపై రైతులకు శిక్షణతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రక్తదాన శిబిరం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రాణం పోయడానికి వైద్యులే కానక్కరలేదని,రక్త దానం చేయడం ద్వారా ఇతరులకు జీవితాన్ని పంచవచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి అన్నారు . స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాల లో రక్త దాన శిబిరాన్ని ప్రారంభిస్తూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, రక్త దానం మహాదానమని తెలిపారు. డా. చవ్వా వెంకట్ రెడ్డి, ప్రకాష్, రాజ్ కుమార్, బలి చక్రవర్తి తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, మహేందర్, రఫీ, గణేష్, రంగారెడ్డి , ప్రభుత్వ వైద్య ఆసుపత్రి గద్వాల రక్తదాన శిబిరం పిఆర్ఓ రాకేష్, టెక్నిషియన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఖాజాపాష, విద్యార్థులు పాల్గొన్నారు.

దళారుల దోపిడీని అరికట్టాలి

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్



నవ తెలంగాణ - గట్టు

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శాంపిల్ తీసిన తర్వాత జీ ఓ టీ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే విత్తనాలను తీసుకు వెళ్లాలని, జిన్నింగ్ చార్జీలు ఇన్సూరెన్స్‌ల పేరిట దోపిడీని ఆపాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులు మాత్రం అప్పుల పాలవుతుంటే కంపెనీలకు రైతులకు మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెక్కుతున్నారని, దీనికంతటికి కారణం రైతులపై జరుగుతున్న దోపిడేనని అన్నారు. గతంలో శాంపిల్ తీసిన తర్వాత పాస్ అయితేనే మిగతా విత్తనాలను తీసుకెళ్లే వారిని కానీ ప్రస్తుతం విత్తన పత్తి ని మొత్తం తీసుకెళ్లి ఫెయిల్ కాకున్నా, అయినట్లు చెప్తూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. అలాగే జిన్నింగ్ పేరిట, ఇన్సూరెన్స్ పేరిట కూడా మోసాలకు పాల్పడుతున్నారని, జిన్నింగ్ చార్జీలను సీ.సీ.ఐ నార్మ్స్ ప్రకారం కాకుండా, అత్యధికంగా వసూలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఇన్సూరెన్స్ పేరిట కూడా దోపిడీ చేస్తున్నారని అన్నారు. పెట్టుబడులు పెరుగుతున్నందున విత్తన ప్యాకెట్ పై రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ విషయాలను ఉన్నత అధికారులు , త్వరలో రైతులతో రైతు వేదికలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులను దోపిడీ నుంచి విముక్తులను చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో బండారి సునంద్, ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలుపోతున్న పట్టించుకోని ప్రభుత్వం

- వామపక్ష విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 30న రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ ఎఫ్ ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, హాస్టళ్ళ,గురుకుల పాఠశాలలో భోజనం తిని ఎంతోమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి ప్రాణపాయ స్థితిలో ఉన్న ఉన్నతాధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా పాలన లేదన్నారు. వరుస ఘటనల జరుగుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం నోరు విపడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు శివ, ఉప్పేర్ అంజి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్, జిల్లా ఉపాధ్యక్షుడు చందు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, నరేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలను కల్పించింది

- జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ



నవ తెలంగాణ- అలంపూర్

రాజ్యాంగం ప్రతి వ్యక్తికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ అన్నారు. శుక్రవారం అలంపూర్ న్యాయస్థానం పరిధిలో గల ఉండవెల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అలంపూర్ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కటి క్రమక్షణతో విద్యనభ్యసిస్తే ఆవ్యక్తి సమాజానికి ఎంతో ఉపయోగపడతాడని, అలా ప్రతి విద్యార్థిని సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దే బాధ్యత, అవకాశం ఉపాధ్యాయులకుంటుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన న్యాయవాదులు విద్యార్థులకు పలు చట్టాలపై అవగా హన కలిపించారు. అనంతరం న్యాయమూర్తిని ఉపాధ్యాయులు పూలమాల శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మలిపెద్ది సురేష్ కుమార్ శెట్టి, నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు యాదవ్, ఉమాపతి, రాజేశ్వరి, ఆంజనేయులు, గజేందర్ గౌడ్, వెంకటేష్, నర్సింహా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతా ఉపాదాయులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులకు మెనూ ప్రకారం.. నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ గద్వాల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం, వంట సామాగ్రి, కిచెన్ షెడ్, స్టాకు గదులు, స్టోర్ రూమ్ లో నిల్వ ఉం చిన బియ్యం, గుడ్లు, కూరగాయలు, పప్పు , బియ్యంలను తదితర సరుకుల నాణ్యతను, వాటి కాలపరిమితిని పరిశీ లించారు. మెనూ ప్రకారం.. విద్యార్థులకు భోజనం అందజేస్తున్నారా.. లేదా..? శుక్రవారం మెనూ ప్రకారం ఏం చేశారని వంట సిబ్బందిని అడిగారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులను మాత్రమే వంటకు వినియోగించాలని సూచించారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు, తదితర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే తీసుకోవద్దన్నారు. ప్రతిరోజూ ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని మెస్ కమిటీ సభ్యులకు సూచించారు. భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయొద్దని ఉపాధ్యాయులకు, వంటవారికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంటోంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ భవానీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం రుచిగా, శుచిగా ఉండాలి

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు అంజన్ రావు, జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి పరిశీలించారు. ముఖ్యమంత్రి , కలెక్టర్ ఆదేశాలనుసారం గద్వాల్ పట్టణం లోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా అధికారి కే. సుధారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం రుచి చూశారు. అనంతరం పాఠశాలలో వంట గది,మంచి నీటి ట్యాంకులు, మరుగుదొడ్లను పరిశీలించారు. పారిశుధ్యంపై ఆరా తీశారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని, మెరుగైన ఆహారం, విద్య విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తాగునీటి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ వేంకటేశ్వరి, సీడబ్ల్యూసీ చైర్మన్ సహదేవుడు, జీహెచ్ఎం ఇమ్మానుయేల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలోని సమస్యలను పరిష్కరించి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని నియంత్రించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో 300 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల అర కొర సౌకర్యాల మధ్య రోగులు వైద్యం పొందుతున్నారని, పూర్తిస్థాయిలో వైద్యం అందక ప్రజలు ప్రైవేటు వైద్యులను ఆశ్రయి స్తున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడుతుందని, దీంతో రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యాలు అందడం లేదని అన్నారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీలలో వైద్య సిబ్బంది, మందుల కొరతను తీర్చాలని రోగులు, జనాభా సంఖ్యకు అనుగుణంగా కొత్త పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాలు పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్ట రీతిలో రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయని, వైద్యులు ల్యాబ్‌లదోపిడీ నియంత్రించడానికి జిల్లా వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ పెంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస మౌలిక సదుపా యాలు కల్పించా లన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం కోసం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వ ఆస్పత్రుల సమస్యలపై సర్వే చేస్తామని, అధ్య యనంలో వచ్చిన సమస్యలపై దశల వారి ఆం దోళన కార్యక్రమాలను రూపొందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు రామకృష్ణ, నరేష్, అశోక్, మహేష్, రంగన్న, విరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి క్రీడాకారుల ఎంపిక



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లా స్థాయి క్రీడలు, సాంస్కృతిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రన్ లోని ఇండోర్ స్టేడియంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్రీడలు , సాంస్కృతిక కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ హైదరాబాద్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు .. కలెక్టర్ బీ.ఎం సంతోష్ జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా స్థాయిలో సాంస్కృతిక, క్రీడలు వాలీబాల్, కబడ్డీ , ఖో ఖో ,రన్నింగ్ తదితర పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా స్థాయిలో బహుమతులతో పాటు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యాక్రమంలో డీ.బీ.సీ.డీ.ఓ. రమేష్ బాబు ,జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, డీవైఎస్ఓ ఆనంద్, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత



ఇటిక్యాల - నవతెలంగాణ

ఎర్రవల్లి మండలంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వంలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయో త్సవాలపై పజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదే శాల మేరకు..డీపీఆర్ఓ అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో ఎర్రవల్లి మండలం తహసీల్దార్ నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా సాం స్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే ఎర్రవల్లి మండలం , కొం డేర్,వల్లూరు గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు పథకాలను ఈనెల 19 నుంచి డిసెంబర్ 7 వరకు 19 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50,000 ఉద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు వివ రించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండలం తహసీల్దార్, నరేష్, అధికా రులు, కళాకారులు ప్రసాద్, భూపతి, రమదేవి, హజ్రత్, కృష్ణ, స్వామి, కవిత, కేశవులు, ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి రక్షకుడు కేసీఆర్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ఆదేశాల మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్షదివాస్ జిల్లా ఇన్‌చార్జ్ మాజీ శాసనమండలి సభ్యులు కర్నేప్రభాకర్ అధ్యక్షతన జరిగిన దీక్షదివాస్‌లో కర్నేప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్‌ను పట్టుకొని తొక్కుకుంటూపోతా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరైంది కాదని హితవు పలికారు. టీఆర్ఎస్ పార్టీ ప్రారంభించిన 6 మాసాలలోనే నడిగడ్డకు ఆర్డీఎస్ ద్వారా ఆంధ్రపాలకులు చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ ఆర్డీఎస్ ప్రాజెక్టుకు మన రాష్ట్ర నీటి వాటాలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం ఆలంపూర్ నుంచి గద్వాల వరకు 175 కిలోమీటర్ల పాదయాత్రలో కేసీఆర్ వెంట నడిచిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ 14ఎఫ్ ద్వారా హైద్రాబాద్ ను ఫ్రీజోన్ గా చేయడం వలన తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువకులకు జరుగుతున్న అన్యాయంపై 14ఎఫ్‌ను రద్దు చేయాలని, దాంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వాలనే డిమాండ్‌తో 29 నవంబర్ 2009 రోజున సిద్దిపేటలో ఆమరణ నిరాహారణ దీక్షకు వెళుతుంటే కరీంనగర్‌లోని అలుగునూరు చౌరస్తా దగ్గర అరెస్టు చేసి ఖమ్మం సబ్ జైలుకు తరలించారని అన్నారు. అప్పుడు హైద్రాబాద్ లోని ఓయూ ఆర్ట్స్ కాలేజీ దగ్గర కేసీఆర్ అరెస్టును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేశామని అన్నారు.ఎన్నో అరెస్టులు, జైలు జీవితాలు అనుభవించామని ఓయూ నుంచి కాకతీయ యూనివర్సిటీ వరకు 750 కిలోమీటర్ల పాదయాత్ర చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణను 10 సంవత్సరాలు పరిపాలించి అన్ని రంగాలలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా కేసీఆర్ నిలిపారని అన్నారు. ప్రస్తుతం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వ్యతిరేకి రేవంత్ రెడ్డి నుంచి కాపాడుకోవాలి అని ఈ సందర్భంగా విజయ్ ప్రజలకు పిలుపు నిచ్చారు. అదేవిదంగా తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష... అని తెలంగాణ గళం.. దళం.... బలం... బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్ పార్టీనే.. తెలంగాణ ఇంటి పార్టీ తెలంగాణ సొంత పార్టీ బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ అస్తిత్వానికి తెలంగాణ ఆత్మగౌరవానికి రక్షకుడు కేసీఆర్ అని అన్నారు.

కేసీఆర్ లేకుంటే.. తెలంగాణ ఉద్యమం లేదు

కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం అనే పేరు ఎత్తేవారు లేనే లేదని మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, దీక్ష దివస్ జిల్లా ఇన్చార్జి కర్నె ప్రభాకర్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యావత్ తెలంగాణ మర్చిపోలేని రోజు ఈ రోజన్నారు. ఉద్యమ నాయకుడిగా తెలంగాణ కోసం కేసీఆర్ ఆమరణ దీక్షకు దిగిన ఉద్విగ్న సందర్భం! దశాబ్దాలుగా గోసపడుతున్న తెలంగాణ ప్రాంతం సాగిస్తున్న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఒక అపూర్వ ఘట్టం. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు అని, మహాత్ముడి అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపిన కేసీఆర్.. తన దీక్షతో నాటి యూపీఏ ప్రభుత్వం మెడలు వంచి డిసెంబర్ 9న ప్రకటన చేయించిన సుదినం. తన ప్రాణాన్ని పణంగా పెట్టి, పోరుకు కొత్త ఊపిరులూదిన రోజు అని, దీంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఉద్యమ శక్తులు ఏటా తెలంగాణ దీక్షా దివస్‌గా పాటించుకున్నట్లు తెలిపారు. తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసీఆర్ పోరాట స్ఫూర్తిని స్మరిం చుకుంటూ..యావత్ ప్రజానీకానికి జాగృతం చేయాలన్నారు. పట్టు విడవకుండా దిక్ష కొనసాగించి ఢిల్లీ మెడలో వంచి 60 ఏళ్ల కల సహకారం చేసిన ఉద్యమ వీరుడు కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురువ పల్ల, డాక్టర్ కురువ విజయ్ కుమార్, బాసు హనుమంతు నాయుడు, నాగర్ దొడ్డి వెంక్రటాములు పాల్గొన్నారు.

వేస్ట్ టు వెల్త్ విజయవంతం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బాల భవన్‌లో శుక్రవారం టీజీఎన్‌జీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ టు వెల్త్ కార్యక్రమంలో వివిధ పాఠ శాలల విద్యార్థులు ,ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి టీజీ ఎన్‌జీసీ స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా ఎన్‌జీసీ కో ఆర్డినేటర్ శ్రీధర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని పాల్గొని విద్యార్థులు తయారు చేసిన మెటీరియల్స్‌ని పరిశీలించి వారిలోని సృజనాత్మకతను మెచ్చుకొని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించి ఈ కార్యక్రమానికి తీసుకొచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి స్థానంలో గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ గద్వాల్, రెండవ స్థానంలో కేజీబీవీ మానవపాడు, మూడవ స్థానం లో జెడ్పీహెచ్ఎస్ అమరవాయి, కన్సోలేషన్ బహుమతులను జెడ్పీహెచ్ఎస్ శెట్టి ఆత్మకూర్, జెడ్పీహెచ్ఎస్ ఉండవెల్లి పాఠశాలలకు డీఈఓ అబ్దుల్ ఘని నగదు బహుమతి, మెరిట్ సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గైడ్ టీచర్లను అభినందించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ - మల్దకల్

మండలం బిజ్వరం గ్రామానికి చెందిన శాంతన్న తండ్రి జుట్లన్న(68) గురువారం ఉదయం వారి కుటుంబ సభ్యులతో కలిసి పొలం దగ్గరికి వెళ్లి పొలం పనులు చేసుకుంటూ దాదాపు మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో ఒక చెట్టు కింద అతను ఒక్కడే కూర్చొని ఉండగా అనుకోకుండా చెవి నొప్పి అని కింద పడ్డాడు. దీంతో ఆయన్ని చికిత్స నిమిత్తం గద్వాల ప్రభు త్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇట్టి ఫిర్యాదుపై మల్దకల్ ఎస్ఐ నందికర్ అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో వీరికి, బంధువులకి ఘర్షణలు చోటుచేసుకున్నట్లు తెలిసింది.

విద్యార్థులు బడిలో ఉండేలా చూడాలి

- డ్రగ్ డీ అడిక్షన్ కమ్యూనికేట్ ఎడ్యుకేటర్ కృష్ణయ్య



నవతెలంగాణ - గట్టు

విద్యార్థులు బడిలో ఉండేలా చూడాలని డ్రగ్ డి అడిక్షన్ కమ్యూనికేట్ ఎడ్యుకేటర్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన బాల్య వివాహాలు బాల కార్మికులు నిర్మూలనకు, ఆర్థిక అక్షరాస్యతపై గట్టు మండలంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం నేటి డ్రగ్ డి అడిక్షన్ కమ్యూనికేట్ ఎడ్యుకేటర్ కృష్ణయ్య మాట్లాడుతూ యువత మత్తుమదార్థాలు ,పొ గాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్, ఆల్ప్రోజోమ్,అలవాటు పడి వారి భవిష్యత్ ప్రమాదంలో నెట్టు వేయబడుతుందని, సామాజిక మాధ్యమాలు సామాజిక బాధ్యత ద్వారా ప్రజల్లో చైతన్యం ద్వారా గద్వాల జిల్లాను, గంజాయి రహిత జిల్లాగా మార్చే ప్రయ త్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యా ర్థులు చెడు దారిన పోకు ండా ప్రయత్నాలు చేసే భాగంగా డీ అడిక్షన్ సెంటర్ , కౌన్సెలింగ్ సేవలు చేయాలని, ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే 100, 14446 సమాచారం ఇవ్వాలన్నారు. బాలల పరిరక్షణ విభాగం లోని ప్రతి ఒక్క రూ చదవాలని, బడిలో ఉండాలన్నారు. ఎవరైనా బాల కార్మికులుగా ఉంటే 1098 కి సమా చారం అందించాలన్నారు. సమాజంలో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పిస్తూ, అప్రమత్తంగా ఉండా లన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు నల్ల రెడ్డి ఉపాద్యాయులు నరసింహులు గౌడ్, రమేష్ ,కమ్యూనిటీ ఎడుకేటర్ కృష్ణయ్య డీ హెచ్ ఈ డబ్ల్యూ నాగరాజు, చైల్డ్ లైన్ సూపర్ వైజర్ నవీన్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

6వేల పింఛన్ అమలు చేయాలి : ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా వెంటనే రూ.6వేల పింఛన్ ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల కురుమయ్య శుక్రవారం ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వికలాంగులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు చేస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. లక్షల మంది పింఛన్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచాలని కోరారు. పురుష వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, 2016 వికలాంగుల రక్షణ చట్టం పూర్తిగా అమల య్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం తరపున ముద్రించి వికలాంగుల వాయిస్ మాసపత్రికను అధ్యక్షుడు కురుమయ్య ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి అందజేశారు.



మార్కుల విధానం వద్దు..

నవతెలంగాణ-కోడేరు

ప్రభుత్వం మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టి గ్రేడింగ్ విధానాన్ని తొలగించాలని అనడం సరికాదని విద్యార్థుల తల్లిదండ్రులు దేవరపాగ నరసింహ, కురుమయ్య డిమాండ్ చేశారు. ఈ విధానం అకాడమిక్ ఇయర్ స్టార్టింగ్‌లో పెడితే విద్యార్థుల చదువులపై ప్రభావం పడకుండా ఉండేది. కానీ కేవలం నాలుగు నెలల్లో ఎస్‌ఎస్‌సీ బోర్డు పరీక్షలు పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడరాదని మార్కుల విధానానికి స్వస్తి పలికి, గ్రేడింగ్ విధానం అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పదోతరగతి విద్యార్థుల తలిదండ్రులు దావీదు, మద్దిలేటి, దానమ్మ , తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు.

యువత నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి

పెద్దకొత్తపల్లి : యువకులు తాము సంపాదించిన నైపుణ్యంతో వృద్ధిలోనికి రావాలని, తల్లిదండ్రులకు, కుటుంబానికి భారం కాకూడదని మాజీ సర్పంచ్ ఆ దేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకులు దండు నరసింహలు యువతకు సూచించారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదురుగా గడ్డం మల్లికార్జున్ ఇంజన్ కార్బన్ క్లీనింగ్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ తగిలి కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గడ్డం యాదగిరి, గడ్డం నరహరి, తాలూకా ఉపాధ్యక్షుడు గడ్డం భాస్కర్,మండల అధ్యక్షుడు గడ్డం సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలు

నవతెలంగాణ-వెల్దండ

జాతీయ సేవా పథకంలో భాగంగా పీవీ.నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని అయా గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల పశు వైద్యాధికారి శ్యాంసుందర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 1న కుప్పగండ్ల, తెల్ల పలుకు తండా, 2న కోట్ర, తిమ్మినోనిపల్లి, 3న చోక్కనపల్లి, బండోన్పల్లి, బర్కత్‌పల్లి, 4న వెల్దండ, రాచూరు గ్రామాలలో శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దీక్ష దివస్



కోడేరు : మండలంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు డ్యాగ శ్రీశైలం ఆధ్వర్యంలో దీక్షా దివాస్ నిర్వహించారు. ముందుగా అమరుడు శ్రీకాంత్ ఆచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు చేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి జిల్లా కేంద్రంలో జరుగుతు న్న దీక్ష దివాస్‌కు బయలుదేరారు.

ముగిసిన ఆర్ఐడీ స్వర్ణోత్సవాలు

- పాటలతో అలరించిన సంగీత డైరెక్టర్ తమన్



నవతెలంగా-కొల్లాపూర్

పట్టణంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ విద్యా సంస్థల స్వర్ణోత్సవాలు శుక్రవారం విజయవంతంగా ముగిసాయి. రాణి ఇందిరా దేవి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన తమ స్నేహితుల సక్సెస్ స్టోరీలను విన్నారు. మై హోమ్ సంస్థల చైర్మన్ జూపల్లి రామేశ్వరం సహకారంతో నవీకరణించిన ఆర్ఐడీ పాఠశాలను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, మై హోమ్ పరిశ్రమల సంస్థ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావులు ప్రారంభించారు. రాణి ఇందిరా దేవి ప్రభుత్వ విద్యాలయాల పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2050 నాటికి కొల్లాపూర్‌లో చేపట్టబోయే ప్రణాళికలు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. స్వర్ణోత్సవాలకు ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రజా కవి అందెశ్రీలు హాజరై తమ పాటలు, కవితల ద్వారా పూర్వ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సినీ హీరో విజయ్ దేవరకొండ సైతం పూర్వ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. సంగీత దర్శకుడు తమన్ తన సంగీతంతో ఉర్రుతలూగించారు. రాష్ట్ర సాస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన వివిధ కళారూపాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ వలిపే రామ్ గోపాల్ రావు, వ్యవసాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జయరాం రెడ్డి, ప్రొఫెసర్ బలరాం, పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ సాయి ప్రసాద్, కటికనేని మదన్ మోహన్ రావు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానా.. మఖాన్ ఉండాలి

- ఉపాధి ఉంటేనే ఆ రెండు ఉంటాయి
- ఆరెండు ఉంటేనే ఆరోగ్యం, విద్య ఉంటుంది.
- అందుకు ఐక్యతతో కృషి చేస్తున్నా రాష్ట్ర అభివృద్ధిలో టాస్క్ పాత్ర కీలకం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఖానా, మఖాన్ ఉంటేనే సమాజంలో ఒక గౌరవం ఉంటుంది. ఆరెండు ఉంటే ఆరోగ్యం, విద్య లబిస్తోంది. అందుకు ప్రతి యువకునికి ఉపాధి కీలకం. ఉపాధి ఉంటే విద్య, ఆరోగ్యం, వైద్యంతో సమాజంలో గౌవరం అన్నీ లభిస్తాయని ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆయన నవతెలంగానతో మాట్లాడుతూ.. ఒకదానికి ఒకటి అవినాభావ సంబంధం ఉందని, ఇందులో దేనిని విడనాడిన జీవితం ముందుకు సాగదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన మాటల్లోనే..

మనిషికి కామన్‌గా ఖానా తిండి తప్పని సరి. తిండి లేకుండా ఏ జీవి ఉనికిలోకి రాదు. ఖానా తర్వాతనే ఇంకేదైనా మనిషికి అవసరం. అందుకే పుట్టిన ప్రతి జీవికి మఖాన్ లేకున్నా.. తిండి అవసరం ఉంటుంది. అందుకే అన్ని జీవులతో పాటు మనిషికి తిండికి అంతటి ప్రాముఖ్యత ఉంది. ఇక ఏ జీవికి లేని అవసరం మనిషి వచ్చింది మఖాన్. సొంత ఇళ్లు కావాలి. ఇతర పక్షులు, ప్రాణులు అయితే ప్రకృతిలో ఉన్న కొండలు, గుహలు, చెట్లు, పుట్టల్లో తల దాచుకుంటాయి. మనిషి తెలివి గల జీవి కాబట్టి ప్రకృతి నుంచి వచ్చే విపత్తులు చలి, వర్షం, ఎండతోపాటు రాత్రి పూట తలదాచుకోవడానికి ఇల్లు అవసరమయ్యింది. మనిషి ఆలోచించే జీవి కాబట్టి గూడు కోసం వెంపార్లాడారు. ఖానా మఖాన్ ఈ రెండు సాధించాలంటే విద్యతో పాటు మనిషి ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యంటే ఉంటేనే ఏ పని అయినా చేయగలడు. ఇక మారుతున్న సమాజం సాంకేతిక పరిజ్ఞాణం కరోనా వంటి రుగ్మతల నివారణ జరగాలంటే విద్య తోడుండాలి.సమాజంలో ప్రతి సమస్యకు పరిష్కారం విద్య అంటే అతిశయోక్తి కాదు. రాతి యుగం నుంచి రాకేట్ యుగం దాక మనిషి అనేక ప్రయోగాలు చేశారు. చంద్రుడి మీద దిగాడు. హిమాయాలు సైతం అధిరోహించాడు. ఇవన్ని సాధించడానికి మనిషికి విద్య ఉపయోగపడింది. పై మూడు సమకూరాలంటే ఉపాధి అవినాభావ సంబంధం కల్గి ఉంది. ఉపాధి లేకుండా ఏ వ్యక్తి ఎదగలేడు. డబ్బు లేనిదే ఉన్నత స్థాయికి పోలేడు. ఆ డబ్బు ఉపాధి ద్వారా లబిస్తోంది. ఆ ఉపాది కోసమే మనిషి నిరంతరం శ్రమిస్తూ నాలుగు రూపాయలు సంపాదించి తన కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

వీటిని అధిగమించడానికి నేను చేసే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానలు ప్రజలకు ఉపయోగ పడాలని కోరుతున్నాను. నేను ఐక్యత పౌండేషన్ ద్వారా ఇప్పటికే ఖానా మఖాన్ కోసం చిరు ప్రయత్నం చేశాను. విద్య అభ్యసించడాని పాటశాలల్లో మౌళిక వసతులు విద్యార్థులకు ఫీజుల చెల్లింపులు, తాగునీరు పర్నీచర్ వంటివి అనేక వసతులు కల్పించాను. వైద్యం కోసం అయితే ఉచిత కంటి చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి ఇటీవల సుమారు 6 వేల మందికి 80 లక్షలు ఖర్చు పెట్టి చికిత్సలు చేసి కంటి చూపు అందించాం. ముఖ్యంగా దూర ప్రయాణం చేసి నాణ్యమైన వైద్యం కోసం అంబులెన్సులు ఏర్పాటు చేశాం. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి శిక్షణతోపాటు బట్టలు, బూట్లు ఏర్పాటు చేశాం. గ్రామాలకు సీసీ రోడ్లు, తాగునీళ్లు, మహిళలకు కుట్టుమిషన్లు ఇలా లెక్కకు మించి సేవలు నిర్వహించాం. ఈ సేవలను కొనసాగింపుగా తెలంగాణ ప్రభుత్వం టాస్క్ సీఓఓగా బాధ్యతలు అప్పగించింది. నేను వ్యక్తిగా ఐక్యతా పౌండేషన్ ద్వారా చేసిన సేవలు ఇకనుండి మరింత పటిష్టంగా చేసేలా అవకాశాలు కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. ముఖ్యంగా సీఓఓగా నిరుద్యోగులను గుర్తించి వారిలో దాగిఉన్న విజ్ఞానాన్ని వెలికి తీసి వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం బద్యతగా తీసుకున్నాను ఈ నాలుగేళ్ల కాలంలో నేను నిరుద్యోగులలో ఒక ఆనందం. కుటుంబంలో సంబరాలు కలిగే విధంగా చేస్తాను. నిరుద్యోగులు వారు ఏరంగంలో అయితే పరిజ్ఞాణం కలిగి ఉన్నారో వారిని గుర్తించి, వారిని ప్రయోజకులను చేయడమే లక్ష్యంగా నేను సేవ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి : తహసీల్దార్





నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

హాస్టల్లో, పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు మెనూ ప్రకారం, నాణ్య మైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ జె.కె.మోహన్ హాస్టల్ సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని బీసీ హాస్టల్‌ను, అలాగే జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మిక తనఖీ చేశారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని, కూరలను పరిశీలించారు. ఏమైనా కలుషితం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రమేష్, వార్డెన్ రామాంజనేయమ్మ, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుంటిపిల్ల రాముడు, గ్రామ సోషల్ వర్కర్ తిరుపతయ్య గౌడ్, మల్లేష్, బండారి రాముడు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల కళాశాల వసతి గృహాన్ని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి శుక్రవారం రాత్రి భోజన సమయంలో సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందజేస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లోని కూరగాయలు, బియ్యం పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని సూచించారు.

రైతుల సదస్సు విజయవంతం చేయండి

- పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవ సంబరాల్లో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అమిస్తాపూర్‌లో నిర్వహిస్తున్న రైతు సదస్సు సీఎం బహిరంగ సభకు జడ్చర్ల నియోజకవర్గంలోని నలుమూలల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ రైతు సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు ముద్దుబిడ్డ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ శ్రేణులు, రైతన్నలు భారీగా తరలిరావాలని కోరారు.

రైతు సంబరాలకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ రైతు సంబరాలుకు మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు మేరకు జొన్నల బొగూడ కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీఆర్ భాధ్య నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముడవత్ హున్యా నాయక్, ఎస్.వెంకటస్వామి గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ పి.యెల్లస్వామి, ఆది.రాంబాబు, పి.యెల్లస్వామి, కె.భీముడు, బి.రాజు, కె.కురుమయ్య, ముదావత్ నవీన్, పి.నరేష్, జగదీష్ తదితరులు వెళ్లినట్లు మాజీ ఎంపీటీసీ బాధ్య నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు.

